ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 06, మార్చి 2026 16 పేజీలు


2వ పేజీలో...

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

ఎవరైనా సరే విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించం

మణుగూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్ అంకిత్

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక

నేటి నుండి జూన్ 12 వరకు కొనసాగనున్న కార్యక్రమం


2వ పేజీలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందాలి. పథకాలను గ్రామ సభల్లో ప్రజలకు తెలియజేయాలి. నేటి నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. 10 థీమ్ లతో కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఐదు దశల్లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఏప్రిల్ 2న గ్రామసభలను నిర్వహించాలి. ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి. మే 2న నియోజకవర్గ స్థాయిలో మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను చేపట్టాలి. 10 థీమ్స్ విషయానికొస్తే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగు ఫైల్స్ క్లియరెన్స్ చేయాలి.

ఆరోగ్యం, అరైవ్, అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణము కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన అవసరం కలెక్టర్లు, అధికారులపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందించాలి. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

ఐదు దశల్లో కార్యక్రమాలు

10 థీమ్ లతో కార్యక్రమాలు

అన్ని స్థాయిల్లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్లు


2వ పేజీలో...

# వైద్య విద్యకు పెద్దపీట

26 కోట్లతో వ్యయంతో తిరుమలాయపాలెం 100 పడకల ఆసుపత్రి

పేదల ప్రభుత్వంలో ప్రతి పేదోడికి సమ న్యాయం!

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తిరుమలాయపాలెం, మార్చి 05(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యానికి విద్యకు పెద్దపీట వేసి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని స్థానిక పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న వైద్య విధాన పరిషత్ ను 30 పడకల ఆసుపత్రి నుంచి 100 పడకల కు సుమారు 26 కోట్ల వ్యయం

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


16 లో..


16వ పేజీలో...

## ఆదివాసీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

మావోయిస్టు పార్టీ సెంట్రల్ ఏరియా కమిటీ కార్యదర్శి దినేశ్

## ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి..

అందర్నీ ఆకట్టుకునేలా కార్యాచరణ నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాకి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమిస్తున్నారు. గురువారము ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర దిశ నిర్దేశం చేశారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు చేశారు. మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ క్లియరెన్స్ అంశాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. రికార్డుల సక్రమ నిర్వహణ ప్రజలకు సమయానుకూలంగా సేవలందించడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటారు. మున్సిపాలిటీలలో తడి పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు సురక్షితంగా చేరుకొండి కార్యక్రమము, హోమ్ రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేకత తనిఖీలు చేపడతారు. ఏప్రిల్ 20 నుంచి 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, ఇందిరమ్మ గృహాల పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటారు. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు పిల్లల భద్రత, రక్షణ, డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మే 4 నుంచి 9 వరకు నీటిపారుదల, విద్యుత్ శాఖలో సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు, విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్తు సరఫరా అంశాలపై చర్యలు తీసుకుంటారు. మే 11 నుంచి 16 వరకు విద్య అంశంపై పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశుభ్రత విద్యార్థుల హాజరు బోధన నాణ్యత పై సమీక్షలు చేస్తారు. మే 18 నుంచి 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువ దినోత్సవాలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ చేపడతారు. మే 25 నుండి 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు తీసుకుంటారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణము అంశంపై వృక్షాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలను నిర్వహిస్తారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాల్సి ఉంటుంది. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారి ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాల్సి ఉంటుంది. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్లు పేర్కొన్నారు.

## సికింద్రాబాద్.. బలార్షా సెక్షన్‌ల మధ్య తప్పిన పెనుముప్పు..

### విరిగిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజన్ చక్రం

### ఐదు గంటలపాటు ఆగిపోయిన రైలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** సికింద్రాబాద్-బలార్షా సెక్షన్‌ల మధ్య గురువారం రాత్రి సికింద్రాబాద్ నుండి హిసార్‌కు బయలుదేరిన హిసార్ ఎక్స్‌ప్రెస్ 22737 నంబర్ ఖాజీపేట జంక్షన్ దాటిన 30నిమిషాలకే ఉప్పల్-జమ్మికుంట రైల్వేస్టేషన్‌ల మధ్య రాత్రి 2.45నిమిషాలకు మడిపల్లి 18వ నెంబర్ మైలురాయి వద్ద రైల్వే సిబ్బంది అలర్ట్ చేయడంతో రైలు ఇంజన్ డ్రైవర్ ఒక్కసారిగా పట్టాలపై నడుస్తున్న రైలు శబ్దాలను గమనించి బ్రేకులు వేస్తూ వచ్చాడు. హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు బండి ఇంజన్‌కు ఉన్న చక్రాలలో ఒక చక్రం విరిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అప్పటికే జరిగిన సంఘటనను జమ్మికుంట రైల్వేస్టేషన్ మేనేజర్ శుభోద్ యాదవ్ సికింద్రాబాద్-ఖాజీపేట రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. రెండు గంటల పాటు అప్‌లైన్‌లో నిలిచిన రైలుబండి 26బోగీలను ఖాజీపేట్ నుండి వచ్చిన మరో రైలు ఇంజన్ వెనక్కి ఉప్పల్ వరకు రిటర్న్ తీసుకెళ్లింది. స్టేషన్‌లో ఆ ఇంజన్ వదిలిపెట్టి ఉప్పల్ నుండి లుప్‌లైన్‌లో మరో ఇంజన్ వచ్చి జమ్మికుంట స్టేషన్ మీదుగా హిసార్‌కు రైలుబండిని పంపించారు. రాత్రి 2.45నిమిషాల ప్రాంతంలో సికింద్రాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో ఐదు గంటల పాటు నిలిపివేసారు. సంఘటన జరిగిన మడిపల్లి 18వ నెంబర్ మైలురాయి వద్దకు ఇంజన్ చక్రం విరిగిన ప్రదేశానికి హుటాహుటిన ఖాజీపేట రైల్వే జంక్షన్ నుండి ఇంజనీరింగ్ టెక్నికల్ సిబ్బంది హుటాహుటిన తరలివచ్చి రెండు గంటల పాటు ఇంజన్‌కు చక్రాలు మరమ్మత్తులు చేసి ప్రమాదస్థలి నుండి ఖాజీపేట జంక్షన్‌కు చెడిపోయిన ఇంజన్‌ను తరలించారు. రైలు ఇంజన్ మొదటి శ్రేణి డ్రైవర్ మడిపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న రైల్వే లైన్‌మెన్ సిబ్బంది శబ్దాన్ని గుర్తించకపోతే పెనుప్రమాదం జరిగుండేది. ఈ రైలు ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడంతో రైల్వే ఉన్నతాధికారులు హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న వందలాది మంది ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాద సంఘటన వల్ల ఉప్పల్-జమ్మికుంట రైల్వేస్టేషన్‌ల మధ్య ఐదు గంటల పాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇటీవలనే బలార్షా-ఖాజీపేట సెక్షన్‌ల మధ్య మూడో రైల్వేలైన్ పనులు పూర్తయినవి. ఇంజన్ రైలుబండి చక్రం పటిష్టమైన ఉక్కుతో తయారైన చక్రం అయినప్పటికి చక్రం విరిగిపోవడానికి గల కారణాలు రైల్వే టెక్నికల్ సిబ్బంది పరిశీలిస్తున్నారు. జరిగిన ప్రమాదంపై సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ జనరల్ మేనేజర్ డిఆర్‌ఎంలకు నివేదిక సమర్పిస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు.

## వైద్య విద్యకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద వర్గానికి న్యాయం చేసే విధంగా ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తుందని రాష్ట్రంలో విద్యకు వైద్యకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని పేదవాడు ఆరోగ్య సమస్యలపై ప్రైవేటు ఆసుపత్రులలో చూపించుకొని అప్పులు పాలు కావద్దని వైద్యానికి ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేస్తుందని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ఆసుపత్రి 100 పడకలకు అప్గ్రేడ్ చేస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా సుమారు 26 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నామని తద్వారా ఈ ప్రాంత గిరిజనులు దళితులు నిరుపేదలు ఎక్కువ ఉన్నారని తద్వారా అన్ని వైద్య సౌకర్యాలు పేద ప్రజలకు అందుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని 100 పడకల ఆసుపత్రి పూర్తయితే అన్ని సౌకర్యాలు సమకూర్తాయని ముఖ్యంగా డయాలసిస్ పేషెంట్లు కూడా ఇక్కడే వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. వచ్చే మార్చి నెల వరకు ఈ 100 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తామని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ వికేసి ప్రాజెక్ట్ వంశీకృష్ణకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. డా. చందు నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృప ఉష్మశ్రీ హెల్త్ ఈఈ తీగల ఉమామహేశ్వరరావు కాంట్రాక్టర్ జీవన్ రెడ్డి వైద్య శాఖ సిబ్బంది, ఎంపీడీఓ సిలార్ సాహెబు, తహసిల్దార్ విల్సన్, పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి జడల నగేష్ గౌడ్, నల్లమల్ల ప్రతాప్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, సర్పంచ్ లు వనవాసం నరేందర్ రెడ్డి, సంఘ బత్తుల స్వాతి రెడ్డి సుమన్ రెడ్డి, నల్లమల్ల కీర్తి నీరన్ కుమార్, కర్నాటి రాజేంద్రప్రసాద్ శ్రీను, దారావత్ సుజాత, బానోత్ సిమ్లా నాయక్, గుమ్మడి దేవాభిక్షం , దారావత్ వెంకన్న, అజ్మీర నీలిమ బాలాజీ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు రామ సహాయం అరవింద్ రెడ్డి, మందడి ఇస్మాయిల్, వెన్నం సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ సామ శ్రీనివాస్ రెడ్డి, పొట్ల కిరణ్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరిగడ్డ ఉపేందర్, షేక్ సైపుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 05:** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా సరే విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల, గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వార్డులు, ఔషధ నిల్వ గది, మందుల సరఫరా విధానం, ఔట్‌పేషెంట్ విభాగం, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.అనంతరం మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ గిరిజన ఉన్నత



పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన విధానం గురించి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌లో ఆహార తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు మరియు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల వివరాలు తెలుసుకొని ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో పాటు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, వారికి నాణ్యమైన ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని అన్నారు విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరి యూనిట్ ద్వారా సరఫరా అవుతున్న చిక్కీలను స్వయంగా రుచి చూసి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి వారికి పాఠాలు ఎలా బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మంచి విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గుండు సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ గిరిజన మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ విధానం, పిల్లల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీటి సదుపాయం, పరిశుభ్రత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి గుడ్ల పరిమాణాన్ని పరిశీలించారు. పిల్లలకు అందించే పోషకాహారం మెనూ ప్రకారం సమయానికి అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా బోధన విధానాన్ని కూడా పరిశీలించారు. పిల్లలకు పోషకాహారం నాణ్యంగా, పరిశుభ్రంగా అందేలా, కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గుండెపోటు మరణాలు.

**ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా సడన్ హార్ట్ ఎటాక్.**

**కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలంటూ ఉన్న నిపుణులు.**

*ఏన్కూరు, మార్చి 05, ప్రభాతవార్త :*

నేటి రోజుల్లో మారిన జీవనశైలి..ఆహారపు అలవాట్ల కారణంగా గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయని నిపుణులు చెబుతున్నారు.శారీరకంగా ఫిట్ గా ఉండి హైబీపీ..డయాబెటిస్ వంటి సమస్యలు లేకపోయినా హఠాత్తుగా గుండె ఆగిపోయి చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నట్లు వెల్లడిస్తున్నారు.మరి సడన్ హార్ట్ ఎటాక్ కు కారణాలు? తీసుకోవలసిన జా గ్రత్తల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**గుండె లయ తప్పటం :.**

గుండె కొట్టుకోవడానికి ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ తోడ్పడుతుందని..ఇది అస్త వ్యస్తమైతే గుండె కొట్టుకునే తీరు దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు.ఈ క్రమంలో గుండె చాలా వేగంగా..లేదా నెమ్మదిగా కొట్టుకోవచ్చని..కొన్ని సార్లు పూర్తిగా ఆగిపోవచ్చని పేర్కొంటున్నారు.గుండె స్పందనలలో ముఖ్య మైనవి వెంట్రిక్యులర్.. టెకీ కార్డియా..వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్..హఠాత్తుగా గుండె ఆగిపోవడానికి 99 శాతం వరకు కారణం ఇవే అంటున్నారు.వెంట్రిక్యు లర్ ఫిబ్రిలేషన్ లో గుండె కొట్టుకోవటమనేదే ఉండదని..విద్యుత్ వ్యవస్థలో షార్ట్ సర్క్యూట్ తలెత్తినట్లుగా గుండె ఆగిపోతుందని అంటున్నారు.ఇక టెకీ కార్డియాలో..గుండె చాలా వేగంగా కొట్టుకుంటుందని.. ఇది హఠాత్తు మరణా నికి దారి తీయదని..క్రమముగా వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ కు కారణమవుతుం దని వివరిస్తున్నారు.

**ఛాతీ నొప్పితో :**

.రక్తనాళాలలో పూడికలు గుండెపోటుకు కారణం కావచ్చు అని నిపుణులు అంటున్నారు.ఈ పూడికల వల్ల గుండెకు రక్త ప్రవాహం తగ్గుతుందని..దీంతో హార్ట్ ఎటాక్ సంభవిస్తుందని వయో క్లినిక్ ఓ అధ్యయనంలో పేర్కొంది.ఈ క్ర మంలో హార్ట్ ఎటాక్ తో చనిపోతున్న వారిలో 50 శాతం మరణాలకు కారణం ఇదే అని చెబుతున్నారు.ఇలాంటివారు సాధారణంగా చాతీ నొప్పి.. అసౌకర్య ము వంటి లక్షణాలు మొదలై గంటలోపే కుప్పకూలుతున్నారని పేర్కొంటు న్నారు.

**సరిగ్గా పనిచేయకపోవడం వల్ల :..**

జన్యువులలో తేడాల వల్ల కొంతమందిలో కణ స్థాయిలో సోడియం..పొటాషి యం మార్గాలలో లోపాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.దీంతో గుండె విద్యుత్ వ్యవస్థ సరిగా పనిచేయక కుప్పకూలుతున్నారని వివరిస్తు న్నారు.గుండె విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమయ్యే వారికి కొన్ని రకాల మందు లు..ముఖ్యంగా యాంటీ హిస్టమిన్లు.. అజిత్రోమైసిన్ వంటివి ప్రమాదకరంగా పరిగణించవచ్చని ఇవి వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ ను పేరేపిస్తాయని పేర్కొంటు న్నారు.

**వైరల్ ఇన్ఫెక్షన్ ప్రభావం : ..**

మయో కార్డిటిస్ అనే గుండె..కండరాల వాపు వల్ల కూడా హఠాత్తుగా గుండె పోటు వస్తుందని నిపుణులు చెబుతున్నారు.ఈ సమస్య వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందని..కోవిడ్ 19 తర్వాత ఈ సమస్య ఎక్కువ అయినట్లు అనేక అధ్య యనాలలో వెల్లడైంది.ఇలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లు గుండెను బలహీన పరుస్తా యని..దీంతో ఆరిద్మి యాస్ కు దారి తీసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివరిస్తున్నారు.తీవ్ర వ్యాయామంతో :..ఇతర భాగాలలో ఏర్పడే రక్తం గడ్డలు..గుండె నాళాలకు చేరుకోవటం తోనూ హఠాత్తుగా గుండె ఆగిపోవచ్చని నిపుణులు అంటున్నారు.

**దీంతోపాటు రక్తం లో పొటాషియం..**

మెగ్నీషియం వంటి ఖనిజ లవణాల మోతాదులు పడిపోవ టమూ కారణం కావచ్చు అని చెబుతున్నారు.అలాగే కొంతమంది తీవ్రమైన వ్యాయామం..శారీరక శ్రమ..ఆటలతోనూ గుండె విద్యుత్ వ్యవస్థ విఫలం కా వచ్చు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ సమయంలో గుండెపోటు అక స్మాత్తుగా సంభవిస్తుందని అమెరికా అధ్యయనంలో వెల్లడైంది.తీవ్రమైన వ్యా యామం..హృదయ స్పందన రేటు..రక్తపోటు..అడ్రినలిన్ స్థాయిలను పెంచు తుందని..ఇది గుండెలో విద్యుత్ అవాంతరాలకు కారణమవుతుందని ఇండి యన్ ఇన్సూరెన్స్ షాప్ పబ్లిక్ హెల్త్ ఓ అధ్యయనంలో పేర్కొన్నది.కానీ కొంద రిలో అప్పటికే వంశపారం పరంగా గుండె కండరం మందం కావటం వంటిగుం డె సమస్యలు ఉంటాయని..ఇలాంటి వారు తీవ్రమైన శ్రమ చేసేటప్పుడు అడ్రి నలి న్ హార్మోన్ విడుదలై..విద్యుత్ వ్యవస్థ మీద విపరీత ప్రభావం పడుతుం దని..ఫలితంగా హార్ట్ ఎటాక్ వస్తుందని అంటున్నారు.

**ఇవీ కారణాలే :**

అధిక కొవ్వు..మైదా పదార్థాలు .డిప్ ఫ్రై చేసిన ఫుడ్స్..కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాలు..మైదాతో చేసిన పదార్థాలు తినడం వల్ల రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోతుందని..దీంతో గుం డెకు రక్తం సరఫరా చేసే ధమనులు మూసుకుపోయి..గుండెపోటుకు దారితీ స్తుందని హెచ్చరిస్తున్నారు.

**ఈ అలవాట్లతో :**

ధూమపానం..అతి మద్య పానం..గుండెకు మంచిది కాదని అందరికీ తెలిసి న విషయమే.అయితే ఇవి గుండెపోటు రావడానికి ప్రధాన కారకాలని నిపు ణులు హెచ్చరిస్తున్నారు.పొగ తాగడం వల్ల రక్తనాళాలు దెబ్బతిని..రక్తప్రరణ కు ఆటంకాలు ఏర్పడతాయని పేర్కొంటున్నారు.అలాగే అధికంగా మద్యం సేవించడం కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందంటున్నారు.అనారో గ్యకరమైన ఆహారం..పొగాకు వినియోగం..



మద్యపానం..తక్కువ శారీరక శ్రమతో కూడిన జీవనశైలి..హృదయ సంబంధ వ్యాధులకు ప్రధాన పాత్ర పోషి స్తాయని నేషనల్ లేబరేటరీ ఆఫ్ మెడిసిన్ అధ్యయనములో తేలింది.

**ఇవి కూడా ప్రమాదమే :**

.ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల బీపీ పెరిగి గుండెపై భారం పడుతుందని ని పుణులు చెబుతున్నారు.అధిక చక్కర..ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు ఎ క్కువగా తీసుకోవడం కూడా గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుం



దని వివరించారు.నిరంతర ఒత్తిడి..సరిపడ నిద్ర లేకపోవడం కూడా గుండె స మస్యలకు దారి తీయవచ్చని పేర్కొంటున్నారు.ముఖ్య గమనిక : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం..సూచనలు అన్ని మీ అవగా హన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు..అధ్యయనాలు..వైద్య ఆరోగ్య ని పుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాము.వీటి ని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడ మే మంచిది.




## అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్

*కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త*

కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామ శివారు ఇసుక లోడుతో వచ్చిన స్వరాజ్ ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..



స్వరాజ్ ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ కొంగల దాసు ను అదుపులో తీసుకొని చేసిన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తిరువూరు మండలం ఎన్టీఆర్ జిల్లా చింతలపాడు కు చెందిన వారు ఆంధ్ర సరిహద్దులో ఉన్న కల్లూరు కి తీసుకొని వెళ్తే అదనపు ఆదాయం వస్తుందని వారు వచ్చినట్లు సమాచారం మేరకు అదుపులో తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, ఎలాంటి అనుమతి లేకుండా ఆంధ్ర సరిహద్దు నుండి తెలంగాణకు ఇసుక అమ్మకాలు చేసినట్లయితే ఎలాంటి వారినైనా వదిలేయటం లేదని ఎస్ఐ పేర్కొన్నారు. కావున మండల ప్రజలు రహస్య సమాచారాన్ని అందిస్తే గోప్యంగా ఉంచి అక్రమ వ్యాపారాలు రవాణాలను అడ్డుకుంటామని ఎవరినైనా వదిలేది లేదని హెచ్చరించారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు పరిస్థితి విషమం**

**కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

*చంద్రుగొండ ప్రభాత వార్త*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. గురువారం రాత్రి 7 గంటల సమయంలో హిందుస్థాన్ పెట్రోల్ బంకు సమీపంలో విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర



గాయాలయ్యాయి.. రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో డ్రైవర్లు ఇద్దరూ క్యాబిన్ల లో ఇరుక్కుపోయారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఇరు డ్రైవర్లను అతి కష్టం మీద బయటకు తీసి 108 ద్వారా కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఒక లారీ తమిళనాడుకు చెందినది కాగా మరోలారి చతిస్గఢ్ రాష్ట్రానికి చెందినది.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన రామ్మూర్తి అనే డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది.



## భయం వీడండి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయండిఎంఈఓ జయరాజ్

*కారేపల్లి మార్చి 5 ప్రభాతవార్త*

విద్యార్థులు పరీక్షల భయం వీడాలని నిర్భయంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమట్లగూడెం నందు గురువారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గాంధీనగరం గ్రామానికి చెందిన సింగు.వెంకటేశ్వర్లు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని అన్నారు. విద్యార్థులు తాము చదివిన సబ్జెక్టులకు సంబంధించి రివిజన్ చేస్తూ అధిక మార్కులు వచ్చేలా ప్రయత్నించాలన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు పదవ తరగతి పునాది లాంటిదని అన్నారు.ఆత్మ విశ్వాసమే లక్ష్యసాధనకు ప్రధాన ఆయుధం అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు, సన్నిహితుల సూచనలు, దోహద పడతాయన్నారు.భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షా హాల్లోకి వెళ్లగలిగితే సగం విజయం సాధించినట్లేనన్నారు. మనసును ప్రశాంతంగా ఉంచుకుని ఒత్తిడికి గురికాకుండా పరీక్ష హాల్లో ప్రశ్నపత్రం తీసుకోగానే క్షుణ్ణంగా చదివి వెంటనే ఓ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. బాగా వచ్చిన ప్రశ్నలు, కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు, రాని ప్రశ్నలను గుర్తించాలని, మొదట బాగా వచ్చిన ప్రశ్నలనే రాయాలన్నారు. తరువాత కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు ఆ తరువాత మిగతావాటి గురించి ఆలోచించాలని తెలిపారు. సమయాన్ని గమనిస్తూ అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలిగేలా జాగ్రత్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల విద్యాధికారి జయరాజు హైస్కూల్ ప్రిన్సిపల్ శారద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పర్యావరణ మార్పు ప్రభావంపై అవగాహన

**బూర్గంపహాడ్, మార్చి5, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్, ఉప్పుసాక గ్రామాలలో గురువారం సిఎస్ఐఆర్ ఐఐసిటీ ఈఐఎసిపి ఆర్ పి బృందం పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఐఆర్ ఐఐసిటీ పీహెచ్‌డీ విద్యార్థి సంపత్ వాతావరణ మార్పు, ప్రజారోగ్యంపై దాని ప్రభావం సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని రైతులను ప్రోత్సహించారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు రైతులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో పినపాక పట్టి నగర్ సర్పంచ్ బానోత్ పద్మ, పంచాయతీ సెక్రెటరీ రమేష్, యువ నాయకుడు బానోత్ వెంకట్, సిఎస్ఐఆర్ ఐఐసిటీ పీహెచ్‌డీ విద్యార్థులు దీప్తి, సంపత్, శ్రీలేఖ, ప్రవీణ్, గ్రామస్తులు దరావత్ శ్రీను, దోమల వీరబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ ప్రాంతంలో విద్య వైద్యం అందించాలి

**- నీతి అయోగ్ ప్రతినిధి ఉమాంగ్ కటోచ్**

**దుమ్ముగూడెం మండలంలో పర్యటన**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మారుమూల ఏజెన్సీ ప్రాంత ఆదివాసి



గిరిజన గ్రామాలలో గిరిజనులకు విద్యా వైద్యం మరియు చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా అందుతున్న సేవల గురించి పరిశీలించుటకు నీతి అయోగ్ సెంట్రల్ స్కీం అండ్ ప్రొఫెషనల్ గ్రేట్ కన్సల్టెంట్ ఉమాంగ్ కటోచ్ గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా మండలంలోని చిన్న నల్లబెల్లి గ్రామం వద్ద జరుగుతున్న టిబి క్యాంప్ దుమ్ముగూడెం లోని అంగనవాడి సెంటర్ నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు ముందుగా చిన్న నల్లబెల్లి గ్రామం వద్ద చర్ల టీబి యూనిట్ పర్ణశాల పి హెచ్ సి పరిధిలోని చిన్న నల్లబెల్లి గ్రామం వద్ద టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపు ను సందర్శించి చికిత్స పొందుతున్న టీబి పేషెంట్లను అక్కడ పేషంట్లకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు ఆస్పత్రికి వచ్చే టీబీ పేషెంట్లకు



సమయానుకూలంగా వైద్యం చేయాలని వారికి సరిపడా మందులు అందజేసి జాగ్రత్తలు తెలియజేసి పేషెంట్లు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా సరియైన అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు అనంతరం దుమ్ముగూడెం లోని అంగనవాడి సెంటర్ ను పరిశీలించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పిల్లలకు న్యూట్రిషన్ బలవర్ధకమైన ఆహారము అందించాలని అలాగే ప్రతి ఒక్క చిన్నారులు అంగన్వాడి సెంటర్లో ఉండేలా చూడాలని గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా బాలామృతం అందజేయాలని అన్నారు నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యను పరిశీలించారు పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా పదవ తరగతి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు నీతి అయోగ్ ద్వారా ఈ పాఠశాలల్లో 54 మంది బాలబాలికలకు సైకిల్ అందజేయడం జరిగిందని వాటిని సక్రమంగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు గిరిజన గ్రామాలలోని గిరిజనులకు మౌలిక వసతులు కల్పించడానికి నీతి అయోగ్ ద్వారా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఓ మరియు మైనార్టీ అధికారి సంజీవరావు నీతి అయోగ్ ఏ బి ఫెల్లోస్ నవనీత్ జిల్లా టీబి నివారణ అధికారి డాక్టర్ పుల్లారెడ్డి దుమ్ముగూడెం సిడిపిఓ జ్యోతి పర్ణశాల వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పునః ప్రారంభమైన నిత్యకల్యాణాలు

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**

మార్చి 5భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం నుంచి నిత్యకల్యాణాలు పునః ప్రారంభమయ్యాయి. స్వామి వారిని అందంగా అలంకరించి నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, తలంబ్రాలు, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు.

# యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి

**- భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ**

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:**



యువత క్రీడల వైపు మొగ్గుచూపడం సమాజానికి ఎంతో మంచిదని భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. భద్రాచలంలో గురువారం టీ10 మెగా ఆక్షన్ టోర్నమెంటు క్రికెటర్ల మెగా వేలంపాట నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్లలో యువత క్రమశిక్షణ, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. భద్రాద్రి ప్రాంతంలోని యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిర్వాహకులను అభినందిస్తూ ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన వారిలో 16 టీంల ఓనర్లు పాల్గొని 208 మంది క్రికెట్ క్రీడాకారులను వేలంపాటలో కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా కుంజా ధర్మా, ఎస్కే అజీమ్, అకోజు సునీల్, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, భరత్, భాను, ఆర్ఐ సోయం రాంబాబు, అడ్వకేట్లు కార్తిక్, ప్రకాష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్**

**భద్రాచలం, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని, నైపుణ్యాలను వెలికి తీసి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ ప్రతిభావంతులను గుర్తించడానికి కృషి చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు భద్రాచలంలోని ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. బాల బాలికలు పరీక్షలు రాస్తున్న తీరును ఆయన పరిశీలించిన అనంతరం పిల్లలకు సూచనలు ఇస్తూ ఎటువంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకుండా మీలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రతిభను వెలికి తీసి నిర్భయంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి తర్వాత మీరు రాసే కాంపిటేటివ్ పరీక్షలు, జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలు రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కానీ ఇంజ్యులేటర్స్ గాని ఎవరు సహాయ సహకారాలు అందించవద్దని



ఆదేశించారు. పిల్లలు వారి ప్రతిభ ద్వారానే సొంతంగా పరీక్షలు రాసేలా చూడాలని, గ్రూప్స్ పరీక్షలు ఏ విధంగా పగడ్బందీగా నిర్వహిస్తారో ఆ విధంగా చాలా జాగ్రత్తగా నిర్వహించేటట్లు చూడాలని పరీక్షా కేంద్రం ఫ్లయింగ్ స్క్వాడ్ ఏ సి యం ఓ రమేష్ కు ఆదేశించారు. అనంతరం పరీక్ష హాల్లో విద్యార్థినీ విద్యార్థులకు కల్పించిన వసతి సౌకర్యాల గురించి హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిట్టింగ్స్ స్క్వాడ్లుగా ఎస్ సి ఆర్ పి లు విటల్ బాబు, లక్ష్మీ ్మనారాయణ, శంకర్, మున్నా, హరిలాల్, రమేష్, పాఠశాల హెచ్ఎంలు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు సిఐటియు అండగా ఉంటుంది

**- సిఐటియు జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు**

**- పలువురు కార్మికులను పరామర్శించిన సిఐటియు బృందం**

**భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త:** నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతోపాటు కార్మిక కుటుంబాలకు ఏ సమస్య వచ్చిన సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు అన్నారు. గురువారం వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ కార్యదర్శి అప్పారి రాము సతీమణి ఆరోగ్యంతో స్థానిక రమేష్ చంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను సిఐటియు పట్టణ కమిటీ బృందం పరామర్శించారు. అనంతరం అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు మిడియం సావిత్రి కాలు గాయంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆమెను సైతం సిఐటియు బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట రామారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు కార్పెంటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పారి రాము నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తుంటారని, అటువంటి రాము కుటుంబంలో అనారోగ్య సమస్యలు రావడం ఉద్యమానికి కొంతమేర ఇబ్బంది కలిగిన త్వరగా సమస్యల నుండి అప్పారి రాము మనోధర్యంతో బయటపడాలని కోరారు. అదేవిధంగా అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మీడియం సావిత్రి కాలుకి తీవ్ర గాయమైనప్పటికీ విధులకు హాజరవుతూ చిత్తశుద్ధితో చిన్నారులకు సేవలందిస్తున్నారని మీడియం సావిత్రి కాలు గాయాన్ని సైతం లెక్కచేయకుండా విధులకు హాజరవుతున్న సావిత్రి ఆదర్శనీయమని అన్నారు. సావిత్రి వీలైనంత త్వరగా కోలుకొని మరల కార్మిక ఉద్యమాలలోకి చురుకుగా పాల్గొనాలని వెంకటరామారావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నవజాత శిశు సంరక్షణ కేంద్రం నిర్వహణలో భద్రాచలం వైద్యుల సేవలు బేష్

**- నీతి ఆయోగ్ కన్సల్‌టెంట్ ఉమాంగ్ కటోచ్**

**భద్రాచలం, ప్రభాతవార్త:** ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణ విషయంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సేవలు ప్రశంసనీయమైనవని నీతి ఆయోగ్ కన్సల్‌టెంట్ ఉమాంగ్ కటోచ్ అన్నారు. భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని గురువారం నీతియోగ్ కేంద్ర బృందం పరిశీలించింది. గురువారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా హాస్పిటల్ లో జరుగుతున్న మాతృ, నవజాత శిశు సంరక్షణ సేవలు ఎలా అందిస్తున్నారో హాస్పిటల్ లో ఉన్న సదుపాయాల గురించి, మేటర్నిటీ వార్డ్ , ఎస్ఎన్‌సీయు, ఎన్ఆర్‌సీ వంటి విభాగాలను సందర్శించి అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్‌లో సాధారణ ప్రసవాలు ఎలా నిర్వహిస్తున్నారో, వాటి విధి విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. కాన్పుల అనంతరం



బేబీలకు వెయిట్ చెక్ చేయడం, అందుకు అవసరమైన పరికరాలు ఉన్నాయా లేదా అనే విషయాలను నిశితంగా పరిశీలించారు. వాటికి సంబంధించిన రిజిస్టర్లను కూడా చెక్ చేశారు. అలాగే ఎస్ఎన్‌సీయులో ఉన్న నవజాత శిశువుల పరిస్థితి, వారికి అందిస్తున్న సేవలు గురించి కూడా తెలుసుకున్నారు. భద్రాచలం ఎస్ఎన్‌సీయులో మరణాల రేటు తక్కువగా ఉండటం గమనించి, దానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## వేం ఎంపిక పట్ల హర్షం

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ గూడూరులో సంబురాలు



జరుపుకున్నారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ ల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లో బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా, వెంగంపేట ఉప సర్పంచ్ కట్ల విష్ణు, నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి, పెసరి శివ, తండ ఏకాంబరం, హెచ్ శివ, గోపగాని యాదగిరి, మండల మల్లేష్, బద్రీనాథ్, హరి, శ్రీను సురేష్ పాల్గొన్నారు.


## కొండ గొర్రె పిల్లను అడవిలోకి...

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని మట్టేవాడ శివారు పరికలతండా వద్ద గుర్తించిన కొండగొర్రె పిల్లను అటవీ అధికారులు తిరిగి అడవిలోకి వదిలిన సంఘటన గురువారం జరిగింది. తండా వద్ద కొండ గొర్రె పిల్ల ఉన్నట్లు సమాచారం అందుకున్న అటవీ అధికారులు గురువారం దానిని స్వాధీన పరుచుకుని అదే రోజు సీతానగరం శివారు భీమునిపాదం అటవీ ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టినట్లు తెలిపారు.

## భట్టి విక్రమార్క కొడుకు పెళ్లికీ హాజరైన బయ్యారం కాంగ్రెస్ నాయకులు.

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 5.



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొడుకు సూర్యవిక్రమాదిత్య సాక్షి వివాహం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి జనార్ధన్,రామగిరి వెంకటేశ్వర్లు,ఆకునూరి సూర్యనారాయణ,నిమ్మల సోమిరెడ్డి,ఎరా హేమంత్ పాల్గొన్నారు.

## గంధంపల్లి వైద్యాశాలలో పారిశుద్ధ్య పనులు.

**కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్.**

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 5.

బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య పనులను సోమవారం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించారు.ఆసుపత్రి డాక్టర్ ఉస్మాన్ విజ్ఞప్తి మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రౌండ్ మొత్తం డోజర్ తో చదును చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉస్మాన్,పంచాయతీ సెక్రటరీ అలీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక....

### అధ్యక్షుడిగా ఎసల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గందసిరి యాకాంబ్రం..

కేసముద్రం మార్చి 5 ప్రభాతవార్త....

.కేసముద్రం మండలంలో పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో కేసముద్రం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా వార్త దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎసల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పీపుల్స్ డైరీ పత్రికలో పనిచేస్తున్న గందసిరి యాకాంబ్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే ఉపాధ్యక్షులుగా మంద విక్రమ్, సోమవారపు శ్రీరాములు, కోశాధికారిగా తాడూరు ఉమేష్, జాయింట్ సెక్రెటరీ మిట్ట గడుపుల మహేందర్ ను ఎందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థంతో, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న కలం మిత్రుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా లేని ప్రెస్ క్లబ్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్క పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కూన శ్రీను, గాజుల రవి, జన్ను శ్రీను, కందుకూరి రాజు చారి, వంశీకృష్ణ, కాసు సతీష్, బాల,కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా కొనసాగించాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్

పెనుబల్లి, మార్చి 05, ప్రభాతవార్త :



ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంజి ఎన్ఆర్ఈజిఏ ఉపాధి కూలీలకు ఒక చట్టబద్ధమైన హక్కును కల్పించిందన్నారు. ప్రజలు పని కావాలని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి, లేదంటే పరిహారం చెల్లించాలనే హక్కు పాత చట్టంలో ఉందని గుర్తు చేశారు. మోడీ కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీఆర్ఏఎం జీ లో పని హక్కు లేదని తెలిపారు. అది కేంద్రం దయాదాక్షిణ్యం గా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు పనిని నిషేధించారని, ఇది ఉపాధి హామీ భద్రతకు పూర్తి విరుద్ధమని విమర్శించారు. 125 రోజులు పని కల్పిస్తామని వాగ్దానం పెద్ద అబద్ధం అన్నారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్రాలను 40 భరించాలని కేంద్రం 60 భరిస్తుందని కొత్త పథకాలు పెట్టడం పేదలకు పని లేకుండా చేయడమేనని ఆయన అన్నారు. అనేక రాష్ట్రాలు సంక్షేమ పథకాలకు వారిచ్చిన హామీలకు బడ్జెట్ లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రాష్ట్రాలపై భారం మోపడం అన్యాయం అన్నారు. గత ఐదు వారాలుగా కూలి డబ్బులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ ఉదయం ఫోటో, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలన్నారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, టెంటు, మెడికల్ కిట్లు వంటి మోలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వికసిప్ భారత్ జి రామ్ జి 2025 /197 బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు కువారపు లక్ష్మణరావు, గ్రామ కమిటీ దాసరి కృష్ణకుమారి, పింగిలి మణి, ఎక్కిరాల సుశీలమ్మ, ఇడుపులపాటి వెంకటమ్మ, దవికమళ్ళ ఇందిరమ్మ, కొరకప్పు పాప, తడికమళ్ల చిన్న సత్యం, నల్లగట్ల నాగేశ్వరరావు, కొరకోపు ఆదాం, సరోజినీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## టీబి క్యాంపును పరిశీలించిన నీతి అయోగ్ కేంద్ర ప్రతినిధులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



చర్ల టిబి యూనిట్ దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పి హెచ్ సి పరిధిలో చిన్న నల్లబల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన టీ బి ముక్త్ భారత్ అభియాన్ క్యాంప్ ను నీతి అయోగ్ కేంద్ర బృందం పరిశీలించింది నీతి అయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కటోచ్ బృందం క్యాంపును పరిశీలించి పలు సూచనలు చేసింది జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు వ్యాధి నిర్ధారణ నివారణ చర్యలు గురించి వివరించారు పర్ణశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుకారెడ్డి అంటు వ్యాధుల గురించి చిన్న పిల్లల్లో వచ్చే వ్యాధుల గురించి వివరించి అత్యంత ఆధునికరమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో అనుసంధానం కలిగిన ఎక్రే మిషన్ ద్వారా క్షయ వ్యాధి అనుమానితులను పరీక్షించుకోవాల్సిందిగా కోరారు నీతి అయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కటోచ్ ఈ క్యాంపులో ప్రజలకు చేస్తున్న పరీక్షలను మరియు జిల్లాలో జరుగుతున్న క్షయనిర్మూలన కార్యక్రమం గురించి తెలుసుకోవడం జరిగింది టీబీ నిర్మూలన కార్యక్రమం జిల్లాలో ప్రజల్లోనికి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని సిబ్బందిని ప్రశంసించారు ఫీల్డ్ లెవెల్ లో జరుగుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని అన్నారు ఈ వైద్య శిబిరము లో 110 టీబీ అనుమానితులకు ఎక్స్ రేలు తీశారు 49 మంది నుంచి తెమడ శాంపిల్లను తీసుకున్నారుఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ జిల్లా ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నవనీత్ సి పి ఓ సంజీవరావు ఎన్ టి ఈ టి సిబ్బంది పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో మాక్ పోలింగ్ నిర్వహణ...

కేసముద్రం మార్చి 5 ప్రభాతవార్త....



పాఠ్యాంశాలతోపాటు విద్యార్థుల కు నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో సహా పాఠ్యాంశం అయినా ఎన్నికల నిర్వహణ పద్ధతిని విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా మాక్ ఎలక్షన్ కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ తీరును అభ్యర్థులు నామినేషన్ వేసే పద్ధతి మొదలుకొని ప్రచారం చేయుట, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల కౌంటింగ్ మొదలగు అంశాలను ఒక క్రమ పద్ధతిలో నిర్వహించి విద్యార్థులకు ఎన్నికల విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థులుగా జాటోత్ శివరాం, బొంపెల్లి శిరీష, ఎండి నఫియా అభ్యర్థులుగా పోటీలో నిలువగా, విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్నికల పద్ధతిలో పాల్గొని మొహమ్మద్ నఫియా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి నఫియా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ విద్యార్థులకు వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికల నిర్వహించిన తీరు నిజ జీవితంలో జరిగే కార్యక్రమాలకు ఒక ప్రాక్టికల్ ఉదాహరణగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బి రాజుగారు అన్నారు. చేస్తూ నేర్చుకోవడం ద్వారా ఎప్పటికీ వాళ్ళ మదిలో నిలిచిపోతుందని చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీవిద్య, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వీడియో కాన్ఫరెన్స్

**- వీడియో కాన్ఫిరెన్‌లో మంత్రి ధనసరి అనసూయ మార్గదర్శకాలు..**








**కొత్తగూడెం, మార్చి 5 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలపై గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పంచాయతీరాజ్ కమిషనర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలపై అధికారులకు సమగ్రంగా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల క్లియరెన్స్ కార్యక్రమాలు, మార్చి 16 నుండి మార్చి 31 వరకు ఆదాయం పెంపుదల కార్యక్రమాలు (టాక్స్ కలెక్షన్) నిర్వహించబడతాయి. అలాగే ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 15 వరకు తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు, ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు చేపడతారు. అనంతరం మే 1 నుండి మే 15 వరకు ఉపాధి హామీ పథకం పనుల అమలు, అలాగే మే 16 నుండి మే 31 వరకు వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి ్ర, డీపీఓ సుధీర్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గోనెల విజయలక్ష్మి మృతి

**- సంతాపం తెలిపిన కొత్వాల దంపతులు...**

**పాల్వంచ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు గోనెల విజయలక్ష్మి అనారోగ్యంతో పాల్వంచలో గురువారం మృతి చెందారు. రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు ఆమె మృతి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# "మిషన్ హెల్త్ వంద రోజుల" ప్రత్యేక వైద్య శిబిరం

**- ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన...**

**- సూచనలు చేసిన డిఎమ్హెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, మార్చి 5 ప్రభాతవార్త:**





జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రాబోయే మిషన్ హెల్త్-100 ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ వైద్యుల కన్సల్టేషన్ గదులు, ప్రయోగశాల సేవలు, ఔషధ పంపిణీ కేంద్రం (ఫార్మసీ), రిజిస్ట్రేషన్ మరియు హెల్ప్‌డెస్క్ కౌంటర్లు, రోగుల కోసం వేచిచూసే ప్రదేశాలు, త్రాగునీరు మరియు పారిశుద్ధ్య సదుపాయాలు, ఐఈసీ ప్రచార బోర్డులు, దిశా సూచికలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, రోగుల రాకపోకల సమన్వయం వంటి అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షి ంచారు. శిబిరానికి హాజరయ్యే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమ ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని, స్పెషలిస్ట్ వైద్యులతో సమన్వయం పాటించాలని, అవసరమైన ఔషధాలు, ల్యాబ్ పరీక్షలు అందుబాటులో ఉంచాలని, ప్రతి విభాగం సమయపాలనతో పని చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశంలో పాల్గొని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. మిషన్ హెల్త్-100 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలను వివరించి, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను సమగ్ర ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్‌కు సమీకరించడం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వృద్ధులు మరియు ఇతర అవసరమైన లబ్ధిదారులు శిబిరానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి వైద్య కేంద్రంలో ఫ్యామిలీ ప్లానింగ్ కార్నర్‌ను బలోపేతం చేసి, కుటుంబ నియంత్రణ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అన్ని ఆరోగ్య సూచికలను మెరుగుపరచే దిశగా కృషి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి, మిషన్ హెల్త్-100 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోత్సహించారు. ఇక జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి శుక్రవారం నిర్వహించనున్న మిషన్ హెల్త్-100 ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాట్లను సమీక్షించారు. ఈ శిబిరంలో ఆరు విభాగాల నిపుణ వైద్యులు సేవలు అందించనున్నారన్నారు. సాధారణ వైద్య నిపుణుడు, కంటి వైద్య నిపుణుడు, ఎముకల వైద్య నిపుణుడు, స్త్రీరోగ నిపుణుడు, శిశు వైద్య నిపుణుడు, దంత వైద్య నిపుణుడు తమ పరిధిలోని అన్ని గ్రామాలలో మైకింగ్ ప్రకటనలు నిర్వహించి, అవసరమైన లబ్ధిదారులను శిబిరానికి సమీకరించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా శిబిరానికి హాజరుకావాలని ప్రచారం చేయాలని సూచించారు. మిషన్ హెల్త్-100 కార్యక్రమం మిగిలిన 99 రోజుల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య ప్రొఫైల్ స్క్రీనింగ్‌ను వేగవంతం చేసి, జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఆరోగ్య సేవలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా పాల్వంచ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం నందు సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని భోగ్ బండారు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య , ఆరోగ్య శాఖకు సంబంధించిన బంజారా ఉద్యోగ సిబ్బంది హాజరు అవ్వడం జరిగినది.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కొత్తగూడెం ఏరియా జీఎం

**కొత్తగూడెం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ని మర్యాద పూర్వకంగా వారి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉన్న అండర్ గ్రౌండ్ మరియు ఉపరితల గనుల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదికతలా వివరాలను, గనుల కార్యకలాపాలు, ఉద్యోగుల సంక్షేమం మరియు స్థానిక అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి సింగరేణి సంస్థ చేస్తున్న సేవలను జీఎం వివరించారు. గనుల ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, రోడ్లు, విద్య, వైద్య సేవలు వంటి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ఏరియా లోని వీకే సిఎం ప్రాజెక్టు పనులలో కలెక్టర్ గారి సహాయసహకారాలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా మరింత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ మధుమిత, ఇతర సంబధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్...

**లక్షీ ్మదేవిపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:**





లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీకాలనీ గ్రామపంచాయతీలో అంగన్వాడి స్కూల్లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ప్రేమిందర్ నాయక్ మాట్లాడుతూ... అంగన్వాడీ టీచర్లు ప్రథమ గురువుగా పిల్లలకు విద్యాబోధన ఆరోగ్య సూత్రాలు తెలియజేయడంలో ముఖ్యపాత్ర వహించాలని అంగన్వాడీ టీచర్లను ఆయాలను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్ అసిస్టెంట్, క్లర్క్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

**కొత్తగూడెం లీగల్, మార్చి 5 ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో ఉన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్, కొత్తగూడెం లో ఖాళీగా ఉన్న ఆఫీస్ అసిస్టెంట్ / క్లర్క్ 01 పోస్టుకు దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ మార్చి 17 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని, దరఖాస్తు, మరిన్ని వివరాలకు కోసం వెబ్ సైట్ ను సందర్శించాలని చెప్పారు.

# శిథిలావస్థకు చేరిన స్మశాన వాటిక...

- ఇష్టారాజ్యంగా నిర్మించి చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు...
- ఎక్కడికక్కడే ఉడిపోయి పడిపోతున్న గోడలు...
- లక్షల రూపాయలు బూడిద పాలేనా...
- పట్టించుకోని అధికార యంత్రాంగం





**చింతకాని ప్రభాతవార్త మార్చి 5 :**

పల్లెల్లో చనిపోయిన మనిషి ని ఖననం చేసేందుకు స్థలాలు లేక రోడ్ల వెంట,చెరువుల పక్కన ఖననం చేస్తు నానా ఇబ్బందులు పడుతున్న తరుణం లో గత ప్రభుత్వం సుమారు 15 లక్షల రూపాయల వరకు కేటాయించి నాణ్యమైన వైకుంఠధామాలను గ్రామానికి ఒక్కటి చొప్పున నిర్మించాలని దృఢసంకల్పనికి అరకొర నాణ్యతలేని మెటీరియల్ ను ఉపయోగించటం తో ప్రభుత్వాల ఆలోచనకు కాంట్రాక్టర్లు తూట్లు పొడిచి ఇష్ట రాజ్యంగా నాసిరకంగా మెటీరియల్ వాడి చేతులు దులుపుకున్నారనడం లో సందేహం లేదనిపిస్తుంది పల్లెల్లో వైకుంఠధామాలు శిథిలావస్థకి చేరిన దుస్థితి దాపరించింది మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో వైకుంఠధామం పూర్తిస్థాయిలో కూలిపోయే ప్రమాదానికి చేరువైంది వైకుంఠధామం పూర్తి స్థాయిలో గోడలన్నీ పగుళ్ళుతో కూలిపోయే స్థితికి చేరాయి దీనిలో టాయిలెట్స్ రూం లకు డోర్స్, టాప్స్ ఏమీ లేకుండా పోయాయి..అవి అన్ని చెదలు పట్టి ఊడిపోయాయి గదులలో వేసిన టైల్స్ కూడా పూర్తిగా ఉడిపోయి పగిలిపోయాయి అంతేకాకుండా గోడలు కూడా నెర్రలు భారీ పూర్తిస్థాయిలో నాసిరకమైన మెటీరియల్ వాడటం వల్లనే వైకుంఠధామం మొత్తం పూర్తిగా పడిపోయే ప్రమాదం ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గుత్తేదారుల ఇష్టా రాజ్యము వలన ఈ దుస్థితి దాపురించిందని ఆపలువురు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని మరల మరమ్మతు పనులు చేపట్టాలని వారు కోరారు.

## - గోడలు పగిలిపోయి కూలిపోతుంది....
## - జగన్నాథపురం సర్పంచ్ తాళ్లూరి స్వప్న

వైకుంఠధామం మొత్తం నెర్రలు భారీ గోడలన్నీ పగిలిపోయి కూలిపోతున్నాయని వేసిన టైల్స్ అన్ని కూడా పగిలిపోయాయని కనీసం వైకుంఠం దామము మొత్తం నాసరిక మెటీరియల్ వల్లనే ఈ పరిస్థితి ఉందని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి వైకుంఠధామమునకు మరమ్మతులు చేపట్టాలని ఆమె కోరారు.

# నాగిలి గొండ డీలర్‌పై కేసు నమోదు...

**చింతకాని ప్రభాతవార్త మార్చి 5 :**

మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో గురువారం సివిల్ సప్లై జిల్లా అధికారులు రేషన్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో రేషన్ నిలవలు లోపం జరిగినట్లు గుర్తించారు రేషన్ షాపులో నిలువ ఉండవలసిన బియ్యం 112.61 కింటల బియ్యం కి బదులుగా 52.60 కింటల బియ్యం మాత్రమే స్టాకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు 60.11 క్వింటాల బియ్యం తక్కువ ఉన్నట్లు అధికారులు నిరూపితం కావడంతో సంబంధిత రేషన్ డీలర్ పై 6బ సెక్షన్ ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై అధికారి మాట్లాడుతూ పేదలకు అందవలసిన రేషన్ బియ్యం విషయంలో డీలర్ల నిర్లక్ష్యం వహించితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# సూరారం చౌక దుకాణంలో ఆకస్మిక తనిఖీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 5:**

మండల పరిధిలోని సూరారం చౌక దుకాణంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు గురువారం ఆకాస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి వరదరాజులు ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చౌక దుకాణం ద్వారా సరుకుల పంపిణీలో నిబంధనలు పాటించకపోవడం పట్ల ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. తనిఖీల్లో సరుకుల నిల్వకు సంబంధించిన రికార్డులను, నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని తనిఖీ చేయగా 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సూరారం చౌక దుకాణం నిర్వహణ బాధ్యతను తాత్కాలికంగా కాకర్ల రేషన్ డీలర్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భద్రాచలం పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహాశీల్దార్ రాజులు, జూలూరుపాడు పౌరసరఫరాల శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నెక్కిలి వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ తహాశీల్దార్ సాయి భార్గవ్ ఉన్నారు.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

- రైట్ ఫుల్ ఓనర్‌కి సెల్ ఫోన్ అందించిన సీఐ వెంకటప్పయ్య




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

సెల్ ఫోను పోగొట్టుకున్న 13 రోజుల్లోనే సెల్ ఫోన్ రికవరీ చేసి రైట్ ఫుల్ ఓనర్ కు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య గురువారం సెల్ ఫోన్ ను అందజేశారు కల్లూరి జయబాబు అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం తన సెల్ ఫోను పోగొట్టుకున్నాడు దీంతో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు దుమ్ముగూడెం పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా నుండి ఫోను రికవరీ చేసి రైట్ ఫుల్ ఓనర్ అయిన కల్లూరి జయ బాబుకు ఫోను ను సిఐ వెంకటప్పయ్య గురువారం అందించారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం సిఐ మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోను పోగొట్టుకున్న ఎడల వెంటనే స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తద్వారా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా కేసు నమోదు చేసి ఫోన్ రికవరీ చేయడానికి అవకాశాలు ఉంటాయన్నారు సెల్ఫోన్ త్వరగా రికవరీ చేయుటకు కృషిచేసిన దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ నెహ్రూను సిఐ అభినందించారు అలాగే తాను పోగొట్టుకున్న సెల్ఫోన్ త్వరితగతిన రికవరీ చేసి అందించిన దుమ్ముగూడెం పోలీసులకు జయబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త:** నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు జీవితంలో స్థిర పడటానికి ఐటీడీఏ వై టి సి లో 60 రోజులపాటు ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ కోర్స్ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించు కోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారు. గురువారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ కోర్స్ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులకు తన ఛాంబర్ లో శిక్షణ సర్టిఫికెట్లు అందించారు.






# రూ.4 లక్షల సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు

- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్



**బోనకల్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా, సాగులో లేటెస్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు డ్రోన్లను 40 సబ్సిడీ తో ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది .రైతులకు శ్రమ తగ్గించి,దిగుబడి పెంచడమే ఈ పథకం వెనుక ఉన్న లక్ష్యం. ఒక్కో డ్రోన్ కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనున్నారు.ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్ లో రెండు డ్రోన్లను సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. నేరుగా రైతులకే కాకుండా, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు, మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరుగుతుంది. వ్యసాయంలో డ్రోన్లతో పొలాల్లో పురుగుమందులు, సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం దాదాపు 80 శాతం వరకు ఆదా అవుతుంది.అంతేకాకుండా, మందులు పంట అంతటా సమానంగా పడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుంది.కూలీల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది.ఈ పథకం కింద లబ్ధి పొందలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చెయ్యవచ్చు. అక్కడ సబ్సిడీ శాతం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు చేయబడును.

# మధిర డివిజన్‌లో రైతులకు డ్రోన్లు

- రూ.4 లక్షల వరకు సబ్సిడీ

**ముదిగొండ ప్రభాతవార్త:**



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు సాగులో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ డ్రోన్లను సబ్సిడీపై అందించేందుకు నిర్ణయించింది. రైతుల శ్రమను తగ్గించి దిగుబడిని పెంచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.డ్రోన్ కొనుగోలుపై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనుంది. ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్‌కు రెండు వ్యవసాయ డ్రోన్లను సబ్సిడీపై మంజూరు చేయనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర తెలిపారు.ఈ డ్రోన్లను నేరుగా రైతులకు మాత్రమే కాకుండా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు, మహిళా సంఘాలకు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా పొలాల్లో పురుగుమందులు, సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే పిచికారీ చేయవచ్చని చెప్పారు. దీనివల్ల సమయం దాదాపు 80 శాతం వరకు ఆదా అవుతుందని తెలిపారు. అదేవిధంగా మందులు పంట అంతటా సమానంగా పడటంతో పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుందని, కూలీల అవసరం తగ్గడంతో రైతుల ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని ఆయన వివరించారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ సబ్సిడీ శాతం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి డ్రోన్లు మంజూరు చేయబడతాయని సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర తెలిపారు.

# "నేషనల్ యూత్ రీల్, షార్ట్ ఫిల్మ్" పోటీలు

**- విద్యార్థులకు ఆహ్వానం**

**- జిల్లా న్యాయ సేవావాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, మార్చి 5 ప్రభాతవార్త:** భారత జాతీయ మహిళా దినోత్సవం, సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దేశవ్యాప్తంగా చట్టపరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో "ఫ్రేమ్స్ ఆఫ్ జస్టిస్" పేరుతో రీల్, షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తోంది. ఈ పోటీల ద్వారా యువతలో, ముఖ్యంగా న్యాయశాస్త్ర విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, సామాన్యులకు చట్టంపై అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా న్యాయ సేవావాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రీల్ / వర్టికల్ వీడియో గరిష్టంగా 90 సెకన్లు నిడివి ఉండాలని, షార్ట్ ఫిల్మ్ / ఎక్స్‌ప్లెయినర్ వీడియో: గరిష్టంగా 180 సెకన్లు (3 నిమిషాలు) ఉండాలని, గుర్తింపు పొందిన కాలేజీల్లో చదువుతున్న అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అర్హులని, ఏదైనా ప్రాంతీయ భాష (తెలుగుతో సహా) అయితే, ప్రాంతీయ భాషలో చేసే వీడియోలకు తప్పనిసరిగా ఇంగ్లీష్ లేదా హిందీలో సబ్‌టైటిల్స్ ఉండాలని చెప్పారు. ప్రతి జోన్ వారీగా విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయబడతాయన్నారు. మొదటి బహుమతి: 10,000, రెండవ బహుమతి: 5,000 ఇవ్వడం జరుగుతోందని, ఆసక్తి గల విద్యార్థులు తమ ఎంట్రీలను సంబంధిత కాలేజీల ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెంకు సమర్పించాల్సి ఉంటుందని, అక్కడి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక చేయబడతాయన్నారు. వీడియోలు అసలైనవిగా ఉండాలని, కృత్రిమ మేధస్సు ద్వారా రూపొందించిన లేదా ఇతర కాపీరైట్ ఉల్లంఘనలు ఉన్న వీడియోలు తిరస్కరించబడతాయని, సృజనాత్మకతతో పాటు చట్టపరమైన అంశాలను సరళంగా వివరించే వీడియోలకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కొత్తగూడెం, ఫోన్ నెంబర్ : 9505802249 ను సంప్రదించాలని కోరారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**





**కొత్తగూడెం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హనుమాన్ బస్తి, కొత్తగూడెంలో ఉన్న మెప్మా ఆఫీస్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... మహిళల రక్షణ కోసం దేశంలో పటిష్టమైన చట్టాలు ఉన్నాయని, వాటిపై ప్రతి మహిళా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, విద్య మరియు ఆర్థిక స్వాలంబనతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. గృహ హింస, వేధింపులకు గురయ్యే మహిళలు మౌనంగా ఉండకుండా చట్టం ముందు గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు,సఖి టీమ్ సోషియో కౌన్సిలర్ బి.రాజమణి, పారా లీగల్ వాలంటీర్ భారతి, రూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఆసుపత్రి ఉద్యోగులకు సాయంత్రం టీ సౌకర్యం వెంటనే పునరుద్ధరించాలి

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్**



**కొత్తగూడెం, మార్చి 5 ప్రభాతవార్త:**
అనేక దశాబ్దాలుగా ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లింపు (పేమెంట్) ప్రాతిపదికన ఉదయం 10 గంటలకు మరియు సాయంత్రం 4 గంటలకు టీ సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ సౌకర్యం చాలా కాలంగా అమలులో ఉండి, ప్రధాన ఆసుపత్రి సిబ్బందికి ఒక సాధారణ మరియు ఆమోదించబడిన కార్యాలయ సౌకర్యంగా కొనసాగుతోంది. అయితే, ఇటీవల యాజమాన్యం ఈ టీ సౌకర్యాన్ని నిలిపివేసినట్లు తెలిసి ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆసుపత్రి ప్రారంభమైనప్పటి నుండి అనేక దశాబ్దాలుగా రోజువారీ పని దినచర్యలో భాగంగా కొనసాగుతున్న ఈ ఏర్పాటును అకస్మాత్తుగా నిలిపివేయడం ఉద్యోగుల్లో అసంతృప్తికి దారితీసింది.ప్రధాన ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులు విధి నిర్వహణలో రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు నిరంతరం సేవలందిస్తూ, అనేక అత్యవసర (ఎమర్జెన్సీ) పరిస్థితులను ఎదుర్కొంటూ పనిచేస్తుంటారు. ఈ విధుల్లో శారీరక మరియు మానసిక ఒత్తిడి అధికంగా ఉండటం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయం 10 గంటలకు మరియు సాయంత్రం 4 గంటలకు టీ సౌకర్యం కల్పించడం ఉద్యోగులకు కొంత విశ్రాంతి కలిగించి, పని సామర్థ్యాన్ని కొనసాగించేందుకు దోహదపడుతుంది. ఈ సౌకర్యం చెల్లింపు ప్రాతిపదికన ఉండటం వల్ల సంస్థపై ఎటువంటి అదనపు ఆర్థిక భారం ఉండదని ఉద్యోగులు పేర్కొంటున్నారు. అందువల్ల దశాబ్దాలుగా అమలులో ఉన్న ఈ సౌకర్యాన్ని యథాతథంగా కొనసాగించాలని వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షులుజి.వి. కృష్ణారెడ్డి నేతృత్వంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ విషయమై పి. మాధవ నాయక్ మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్ (యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), జీవీ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కార్పొరేట్ ఏరియా, సంగం చందర్ (పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు), తాల్లపెల్లి శ్రావణ్ కుమార్ గౌడ్ (పిట్ సెక్రటరీ), ఆదిశేషు,కోటేశ్వరరావు, ఆలీ,అజయ్ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డైరెక్టర్‌ని కలిసిన ఎలక్ట్రికల్ ఛార్జ్ హాండ్స్, ఫోర్ మెన్ ఇంచార్జ్‌లు

**కొత్తగూడెం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాల నుండి సింగరేణిలో ఎలక్ట్రికల్ ఛార్జెహ్యాండ్, ఫోర్ మెన్ ఇన్చార్జిగా అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహించడంతో కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో కొన్నిసార్లు డ్యూటీకి వెళ్లలేక విధులు సరిగా నిర్వహించలేకపోతున్నామని, తమ సమస్యలు పరిష్కరించాలని ఎలక్ట్రికల్ ఛార్జ్ హాండ్స్, ఫోర్ మెన్ ఇంచార్జ్ లు కోరారు. ఈమేరకు సింగరేణి డైరెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ ఏడాది జనవరి 28న ఆర్జీ వన్ ఏరియాలో టిటిసి లో కొత్తగా చార్జి హ్యాండ్ ఎలక్ట్రికల్ ఖాళీల గురించి ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగిందని, గతంలో మాదిరిగా సీనియర్ కార్మికులకు సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఖాళీల స్థానంలో జూనియర్ ఛార్జెహ్యాండ్ తో పూరించాలని గతంలోని అనుసరించిన విధానాన్ని పరిగణలోకి తీసుకొని సీనియర్లకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, నాగరాజు, పాశికంటి సందీప్, తోట సందీప్, వేణు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్..

**కొత్తగూడెం, మార్చి 5 ప్రభాతవార్త:**



స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల సూపరెంటెంట్ రంగ ప్రసాద్, డిఎల్ఎంటి సాయికృష్ణ, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ, జయ శ్రీలక్షి ్మ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, సిపిఎం పార్టీ ఎల్ బాలరాజు, ఏ సత్యనారాయణ ఎన్నికల సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత వైపు "ఆకాంక్ష" అడుగులు...

**- 11వ డివిజన్ లో రోడ్ల శుభ్రత పనులు ముమ్మరం..**

**కొత్తగూడెం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెం 11వ డివిజన్ లో కార్పొరేటర్ ఆకాంక్ష పడాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఎన్టీఆర్ బొమ్మ సెంటర్, గౌతం నగర్ ఏరియా రోడ్లను శుభ్రం చేయించారు. ఎన్నికల సమయంలో ఆమె చెప్పిన విదంగా చేసి చూపిస్తున్నారు. డివిజన్లో స్వచ్ఛత ప్రధాన లక్ష్యంగా ఆమె పనులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వయంగా చెత్త తీయడంలో పాల్గొన్నారు. ప్రతిరోజు 11వ డివిజన్ లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని, సకాలంలో పరిష్కరిస్తున్న ఆకాంక్ష తీరును ప్రజలు అభినందిస్తున్నారు.



# రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**- అదే జాగలో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి**

**- మీడియాతో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త :**

నిరుపేదలను దయాదాక్షి ణ్యం లేకుండా బయటకు గెంటివేసి, కనీస ప్రాథమిక వసతులు లేని అంబేద్కర్ భవన్‌లో అనాథల్లా వదిలేశారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు ఏసీ గదుల్లో ప్రశాంతంగా కూర్చుంటే, నిరాశ్రయులైన పేదల ఉసురు తగులుతుందని వారు హెచ్చరించారు. గురువారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బడా బాబులకు కొమ్ముకాస్తున్న అధికారుల ద్వంద్వ వైఖరిని వారు తీవ్రంగా ఎండగట్టారు. పదేళ్లుగా అక్కడ నివసిస్తున్న పేదలను చూసీ చూడనట్లు వదిలేసిన యంత్రాంగం, ఉన్నపళంగా వందలాది మంది పోలీసులతో, జేసీబీలతో అర్ధరాత్రి దాడులకు తెగబడటం వెనుక భారీ రియల్ ఎస్టేట్ మాఫియా హస్తం ఉందని బీజేపీ నేతలు ఆరోపించారు. కొత్త కలెక్టరేట్ సమీపంలో ఉండటం వల్లే ఆ భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ఆ కుబేరుల కోసమే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపారని విమర్శించారు. బడా బాబుల ఫామ్ హౌస్‌లు, అక్రమ భవనాలకు ముందుగా నోటీసులు ఇచ్చి వారు కోర్టు స్టేలు తెచ్చుకునేదాకా వేచి చూసే అధికారులు, పేదల గుడిసెల విషయంలో మాత్రం కనీస సమయం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ చెబుతున్న ఖిఇందిరమ్మ రాజ్యమాఖి లేక పేదల పొట్టకొట్టే ఖిబుల్డోజర్ రాజ్యమాఖి అని నిలదీశారు. అనంతరం భూదాన భూముల లెక్కలపై అధికారుల తీరును బీజేపీ నేతలు తూర్పారబట్టారు. 1957 కాసరా పహాణీ ప్రకారం 57 ఎకరాలు ఉన్న సువిశాలమైన భూదాన భూమి ఇప్పుడు కేవలం 27 ఎకరాలకు ఎలా తగ్గిపోయిందని ప్రశ్నించారు. గతం నుంచి నేటి వరకు కొందరు పాలకులకు ఈ భూములను ధారాదత్తం చేశారని మండిపడ్డారు. సుమారు 250 కోట్ల విలువైన భూమిని కాపాడామని చెబుతున్న జిల్లా కలెక్టర్, చివరకు 27 ఎకరాలు మాత్రమే మిగిలిందని చెప్పడం వెనుక ఉన్న మతలబు ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ పూర్తిగా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగర పరిధిలోని 8వ డివిజన్‌లో పట్టణ ప్రకృతి వనాలను బడా బాబులు ఆక్రమించుకొని దర్జాగా భవనాలు నిర్మిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. బాధితుల ఆగ్రహాన్ని, ప్రతిపక్షాల ఒత్తిడిని దారి మళ్లించేందుకే ప్రభుత్వం పొలిటికల్ మైండ్ గేమ్ ఆడుతోందని నేతలు విమర్శించారు. మార్చి 15 నాటికి స్థలాలు, ఐదు లక్షల రూపాయలు ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం ఖిడెడ్ లైన్ డ్రామాఖి అని కొట్టిపారేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న భూకబ్జాదారుల పాత్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. అభాగ్యులైన పేదల ఇళ్లను కూల్చిన ఈ దారుణ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ చేతులతో అయితే అమాయక ప్రజలను నిర్దాక్షి ణ్యంగా బయటికి గెంటివేశారో.. మరల అదే భూదాన ప్రాంతంలో నిరుపేదలందరికీ వంద గజాల చొప్పున స్థలాలు ఏర్పాటుచేసి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇచ్చే వరకు, నిధుల కేటాయింపుపై స్పష్టమైన జీవో వచ్చే వరకు బీజేపీ ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, రవిరాథోడ్, నకిరేకంటి వీరభద్రం, నెల్లూరి బెనర్జీ, శాసనాల సాయిరాం, మణికంఠ, వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అనాధ శవానికి అన్నం అంతక్రియలు

**ఖమ్మం అర్బన్ మార్చి 5 ప్రభాతవార్త :**



జిఆర్పి పోలీస్ పరిధిలోని అగ్రహారం బ్రిడ్జి కింద 25 సంవత్సరాల గుర్తుతెలియని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు గురువారం అంత్యక్రియ నిర్వహించారు. మగ వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినాడు అతని చేతి మీద హిందీలో సంజయ్ ఇంగ్లీషులో అని కుడి చేతికి పచ్చబొట్టు ఉన్నది. ఇప్పటివరకు మృతుడి కోసం ఎవరూ రానందున గుర్తు తెలియని అనాధ శవంగ భావించిన ఖమ్మం జిఆర్పి పోలీస్ వారు ఈ అనాధ మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని లి ఖితపూర్వకంగా ఇచ్చినందున స్పందించిన అన్నం ఫౌండేషన్ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలపోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం దహన సంస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి గమ్యం చేరాలి

**- న్యూరో సైకియాట్రిస్ట్ శ్రీ దివ్య రెడ్డి**

**- త్రివేణిలో ఘనంగా వీడ్కోలు వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం మార్చి 5, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి తను అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలని న్యూరో సైకియాట్రిస్ట్ శ్రీ దివ్య రెడ్డి అన్నారు. స్థానిక హరిత గార్డెన్స్ లో గురువారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యూరో సైకియాట్రిస్ట్ శ్రీ దివ్య రెడ్డి విచ్చేసి ప్రసంగించారు.






పరీక్షలలో భయం లేకుండా ధైర్యంగా రాయడం కోసం పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని సూచించారు. త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశం లో గత 22 సంవత్సరాలుగా త్రివేణి ఖమ్మం పదవ తరగతిలో అనేక రాష్ట్రస్థాయి ర్యాంకులను అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అంటేనే ర్యాంకర్లనీ, సుగుణాల బ్యాంకర్లని, 10వ తరగతి ఫలితాలలో మాకు మేమే పోటీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న ,నయీమ్, పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్ రజక వీధిలో డ్రైనేజీ, రోడ్డు శంకుస్థాపన

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త మార్చి 5 :**



స్థానిక 36వ డివిజన్ రజక వీధిలో మున్సిపల్ కార్పొరేటర్ పసు మర్తి రామ్మోహన్రావు ఇంటి దగ్గర నుండి, నూనె కాంతారావు షాపు వరకు డ్రైనేజీ, మరియు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామారావు హాజరై ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. సుమారు 12 లక్షల రూపాయల విలువైన అంచనా తో తక్షణమే పని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెచ్చ సీతారాములు, గురివేల వేణుగోపాల్ ,సర్వేపల్లి నవీన్ పర్సా ఉపేందర్ రావు, పిలుట్ల భద్రమ్మ, శరవన్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ, మరియు వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణకు సిద్ధం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి5(ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని 99 రోజుల కార్యాచరణ (ఆక్షన్ ప్లాన్) ను సిద్ధం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 99 రోజుల కార్యక్రమంను జిల్లాలో మార్చి 6 నుండి 12 జూన్ వరకు వైద్య ఆరోగ్యశాఖ చేయవలసిన పనులను డైరెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ హైదరాబాద్ ఆదేశాలను జారీ చేశారన్నారు . అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవాఖానాలలో కార్యాలయాల పరిశుభ్రత, పారిశుద్ధం, పరిపాలనా నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. పరిశుభ్రత, సానిటేషన్ డ్రైవ్ నిర్వాహించాలని, 6 నుండి 15 వరకు (10 రోజులు) ఖిప్రత్యేక పరిశుభ్రత, శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవఖానాల ప్రాంగనాలు, పరిసరాలు, చుట్టుపక్కల చెత్త, స్క్రాప్ మెటీరియల్స్, విరిగిపోయిన కుర్చీలు, ఫర్నిచర్, ఉపయోగంలో లేని వస్తువులు, పరికరాలు కాలం చెల్లిన మందులను తగు జాగ్రత్తలతో తీసివేయడం, తొలగించడం చేయాలనీ, కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలను పెంచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం, కిటికీలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఫ్యాన్స్, వాష్ బేసిన్స్, బాత్రూంలలో అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం, జనరేటర్స్, ఆటో పవర్ బ్యాకప్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేయడం, కార్యాలయాల్లో ఫైల్స్, రికార్డ్స్, పెండింగ్ ఫైల్స్ తీసివేయడం, రిజిస్టర్లు అప్డేట్ చేయడం, అడ్మినిస్ట్రేటివ్ విభాగలు, లాబోరేటరీలు, క్షేత్రస్థాయిలో వున్న ఆరోగ్య ఉప కేంద్రాలలో కూడా సమగ్రంగా స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, ఈఔషదీ, ఈ



ఉపకరణ్, ఈహెచ్.ఐ.ఎం.ఎస్, ఇతర ఈపోర్టల్స్ లో ఎంట్రీస్ ను సకాలంలో అప్డేట్ చేయాలని అన్నారు. 6వ తేది నుండి 31 వరకు మాతా శిశు సంక్షేమ కార్యక్రమాలు, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు, గవర్నమెంట్ ప్రభుత్వ ఆసూపత్రులు, మెడికల్ కళాశాలలో వున్న స్పెషలిస్ట్ డాక్టర్లచే ప్రత్యేక మెడికల్ క్యాంప్స్, ఆర్.బి.ఎస్.కే. డాక్టర్లు, సిబ్బందిచే హాస్టల్ల పర్యవేక్షణ, మార్చి 8 నాడు జిల్లాలో హెచ్.పి.వి వ్యాక్సిన్ ను ప్రారంభం చేయడానికి డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక మహిళా సాధికారికతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం, ఏప్రిల్ 7న, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంధర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం, జూన్ 2 నాడు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు వైద్యసేవలు అందించడానికి కార్యాచరణ సిద్ధం చేసి, జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సిద్ధం చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

## హెచ్ఎంఎస్‌లో పలువురు చేరిక

**మణుగూరు, ప్రభాతవార్త, మర్చి 05:**

మణుగూరు ఏరియా హెచ్ ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో గురువారం ఆ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ సమక్షంలో పలువురు యూనియన్ లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత , చీఫ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్, బ్రాంచ్ సెక్రటరీ దరిసా రమేష్, సెంట్రల్ నాయకులు రకీబ్ , సంజీవ్ , సయ్యద్ షబ్బీర్ పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సొమ్ము మాది...సోకు ఇంకొకరిదా...?

- తుమ్మల చెరువు చేపల సొసైటీని ఈ ప్రాంత గిరిజనులకు కేటాయించాలి
- దశాబ్దాల క్రితం వేసిన సొసైటీని రద్దు చేయాలి
- ఆ సొసైటీలో మెజారిటీ సభ్యులు ప్రాంతీయేతరులే
- బినామీ గుత్తేదారు సంస్కృతి విడనాడాలి
- తుమ్మలచెరువు మాజీ సర్పంచ్ వంకా సత్యనారాయణ

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 05:**

అశ్వాపురం మండలంలో ఉన్న కాకతీయులు నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు చేపల సొసైటీ ని ఈ ప్రాంత గిరిజనులకు కేటాయించాలని ఉమ్మడి తుమ్మల చెరువు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వంకా సత్యనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొమ్ము ఒకరిది,సోకు ఒకరిది అన్నట్లు సొసైటీ ఉన్నది గిరిజనుల పేరు మీదైతే లబ్ధి పొందేది,చేపల పెంపకం చేపట్టేది మాత్రం ఒక బినామీ గుత్తేదారు అన్నారు. తుమ్మలచెరువు మెజారిటీ ప్రాంతం ఏజెన్సీ లోనే ఉందని,కానీ దీనివలన ఏజెన్సీ లో ఉన్న ఏ ఒక్క గిరిజన రైతుకు సాగు నీరు అందవని,అయినా దానికి మేము ఎటువంటి అడ్డు చెప్పటం లేదని,కానీ ఈ ప్రాంతంలో నివసించే గిరిజన యువత ఉపాధి కొరకు ఈ చేపల సొసైటీ ను మా ప్రాంత గిరిజనులకు అప్పగించినట్లయితే ఉపాధి దొరికి వారి కుటుంబాలు లబ్ధి పొందుతాయన్నారు.ఇప్పుడున్న సొసైటీ ఎన్నో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిందని,ఆ సొసైటీ ఏర్పాటు చేసినప్పుడు ఉన్న సభ్యులు ఇప్పుడు చాలా మంది లేరని,ఇంకా కొంతమంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత తెలంగాణా నుండి వేరయ్యారని, అప్పుడు ఉన్నవారు ఇప్పుడు చాలా కొద్ది మంది ఉన్నా వారు కూడా దీనివల్ల లబ్ధి పొందట్లేదని,చెరువును కాంట్రాక్టర్ లకు అప్పజెప్పి సొమ్ము చేసుకుంటున్నారని,ఈ కాంట్రాక్టర్ లు ఎక్కడి నుండో వేరే రాష్ట్రాల నుండి వచ్చి చేపల వ్యాపారాలు నిర్వహిస్తూ మా గిరిజనులను కనీసం



మనుషులుగా కూడా గుర్తించట్లేదన్నారు.సొసైటీ ద్వారా చేపల పెంపకం జరగాలని,సొసైటీ సభ్యులు ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వాలు ఉచితంగా చేపలు అందిస్తుంటే ఇక్కడ మాత్రం సొసైటీ రూటు సపరేట్ గా ఉందన్నారు.ప్రభుత్వం అందించిన ఫలాలతో వారు లబ్ధి పొందకుండా చెరువును ఒక బినామీ వ్యాపారికి గుత్తగా కట్టబెట్టడం వెనుక ఎవరి స్వలాభం దాగి ఉంది అనేది అర్థం కావట్లేదనీ, చేతకాక పోతే తప్పుకొని వేరే ఆదివాసీలకు అప్పజెప్పాలి కానీ, వారు లబ్ధి పొందక కొత్తగా మాలాంటి గిరిజన ఆదివాసి బిడ్డలకు అవకాశాలు కల్పించక పోవటంతో ఈ ప్రాంత గిరిజనులు చాలా నష్టపోతున్నారని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత మత్స్య శాఖ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి స్థానిక గిరిజన యువకులకు శిక్షణ ఇప్పించి, తుమ్మలచెరువులో చేపల పెంపకాన్ని వారికి అప్పగించాలని కోరారు. తద్వారా ఆర్థికంగా ఆ కుటుంబాలు నిలదొక్కు ఉంటాయని అన్నారు. ఇప్పుడున్న సొసైటీ వారు కూడా దయచేసి ఒక్క విషయం గుర్తు చేసుకోవాలని,నిబంధనల ప్రకారం చేపల పెంపకం చేస్తే ఇప్పుడున్న సొసైటీ చేయాలి కానీ ఎవరో బినామీ కాంట్రాక్టర్ గురించి చేపలు పెంచుతామంటే ఇక కుదరదని ఈ ప్రాంత ఆదివాసీలందరం ఏకమై ముక్తకంఠంతో నిలదీస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా బినామీ సంస్కృతి విడనాడాలని,ప్రభుత్వం ఆదివాసీల కోరికను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ఆదివాసి కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు దోహదపడే తుమ్మల చెరువు సొసైటీ ని చెరువు శివారులో ఉన్న గ్రామాల ఆదివాసీలకు మాత్రమే అప్పగించాలని ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

## సేవా కార్యక్రమాలకు ప్రతీక పవిత్ర రంజాన్ మాసం

- ముస్లిం కమ్యూనిటీ గ్రూప్ నాయకులు షేక్ జహంగీర్

**అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి 05:** ఆరిఫా అండ్ రోష్ని



వృద్ధాశ్రమంలో, పినపాక మండలం ముస్లిం కమ్యూనిటీ గ్రూప్ సభ్యులు రంజాన్ నెల సందర్భంగా ఆశ్రమానికి 150 కేజీల బియ్యం వితరణగా అందించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ నాయకులు షేక్ జహంగీర్ మాట్లాడుతూ రంజాన్ అంటేనే ప్రతి ముస్లిం కి చాలా పవిత్రమైన మాసమని,ఈ నెలలో ప్రతి ఒక్క ముస్లిం ఉపవాసం దీక్షను చాలా పవిత్రంగా ఆచరిస్తారని,ఈ మాసంలోనే ఖురాన్ ఆవిర్భవించినదన్నారు. ప్రతి ముస్లిం కుటుంబీకులు నమాజ్ ,రోజాను, తప్పకుండా ఆచరిస్తారని ఎవరైతే బీదవారు, నిరాదరణకు గురి అయిన వారు ఉన్నారో వారికి తమ సంపాదన నుండి 10 జకాత్ రూపంలో వారికి సహాయ సహకారాలు అందించుతారన్నారు. ఈ మాసం చాలా పవిత్రమైనదిగా ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాలు నింపాలని, అందరు సమానమే అనే భావన అందరికి కలగాలనె భావంతో ,ఈ జకాత్ పేదవారికి అందించి వారి కష్టాలు తీర్చినప్పుడు అల్లా కృప తమ మీద కలుగుతుందని, అందుకే ముస్లిం సోదరులు కష్టనష్టాలను ఓర్చి సహాయ సహకారాలు అందిస్తామని,సేవకు ప్రతీక ఈ పవిత్ర రంజాన్ మాసమని, ఇందులో భాగంగానే,ఈరోజు పినపాక మండల ముస్లిం కమ్యూనిటీ గ్రూపు ఆధ్వర్యంలో నిరాదరణకు గురి అయిన తమ తల్లిదండ్రుల సమానులైన పెద్దవారు ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారన్న సమాచారంతో ఇక్కడకు వచ్చి ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న తమ సోదరి షహనాజ్ బేగం కు తమ వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి షెహనాజ్ బేగం,ఎండి శంషుద్దీన్ ,ఎస్ డి హుస్సేన్ ,మహమ్మద్ యాఖుబ్ పాష ,ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక నిర్వహణపై సమావేశం

**పినపాక,ప్రభాతవార్త,పిబ్రవరి 05:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక్త కార్యక్రమంపై మండల కేంద్రం పినపాకలో గల రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి తాతారావు అధ్యక్షతన ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎంపీడీఓ సంకీర్త్,ఎంపీవో వెంకటేశ్వరరావు 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక్త కార్యక్రమాన్ని ఐదు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచులు ఎన్నికైన



తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కార్యక్రమం అమలు విధానం,గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులకు వివరించారు. సమావేశంలో తహసీల్దార్ గోపాల కృష్ణ,పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గ భవాని,ఏఈ వేణుగోపాల్,సూపర్డెంట్ శ్రీనివాసరావు,ఏపీవో వీరభద్ర స్వామి, గ్రామ పంచాయతీ సర్పంచులు,ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, శాఖల అధికారులు పాల్గొన్నారు. .

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమన్వయ సమావేశం

**అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 05:**




అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై మండలం లోని సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ప్రధాన అంశాలతో మార్చి 6 నుండి జూన్ 12 ( 99 రోజులు) వరకు అంశాల వారిగా గ్రామాల్లో పారిశుద్ధం,ప్రజారోగ్యం,రోడ్డు భద్రతా చర్యలు,వివిధ వర్గాల సంక్షేమం,పిల్లల భద్రత,రక్షణ,మాదక ద్రవ్యాల నివారణ,రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితర కార్యక్రమాలను నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి హాజరైన సభ్యులకు వివరించారు. మండల అభివృద్ధి అధికారి ముత్యాల రావు,అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ పలు సలహాలు సూచనలు అందచేశారు.ఈ సమన్వయ సమావేశంలో యుడిసి పద్మావతి,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధ్యత కుటుంబానికి చేయూత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని మహాదేవపురం గ్రామం లో బుధవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూసం పొట్టయ్య అనే వ్యక్తికి చెందిన పూరీలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది బాధిత కుటుంబాన్ని నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి తన ఆలయ బృందంతో కలిసి గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా సుమారు 5వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలు నిత్యవసర సరుకులను దుస్తులను బాధిత కుటుంబానికి అందించారు అలాగే బాధ్యత కుటుంబాన్ని పలువురు దుమ్ముగూడెం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు పరామర్శించారు ఆ కుటుంబానికి



నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావుతో ఆ కుటుంబాన్ని ఫోన్లో పరామర్శింప చేశారు బాధిత కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఏ వి ఎస్ పి జిల్లా నాయకుడు సోంది మల్లుదొర ఆ కుటుంబాన్ని పరామర్శించారు ప్రభుత్వపరంగా అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వనం నుండి జనంలోకి పగిడిద్దరాజు

**- గద్దలపైకి చేరుకున్న పగిడిద్ద రాజు సమ్మక్క**

**గుండాల, మార్చి 5 ప్రభాతవార్త :**



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్ద రాజు జాతర మండలపరిధిలోని యాపలగడ్డలో అర్రెమ్ వంశీయులు ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో రెండవ రోజులో భాగంగా గురువారం వనదేవతను వనం నుండి జనంలోకి ఆదివాసి సంప్రదాయాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో శివశక్తుల పూనకాలతో పోలీసుల భారీ బందోబస్తు నడుమ ఘనంగా తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరంయాపలగడ్డ



సమీపంలోని గద్దెలపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకై ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్రెమ్ వంశీయులు, పూజారులు, వడ్డెలు నిర్వాహకులు ఆదివాసి సాంప్రదాయాల నడుమ జోగుకు వెళ్ళుట, వనదేవతలను గంగా స్నానం చేయించుట కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్పా సునీల్, సుకన్య, మాజీ చైర్మన్ లచ్చు పటేల్ వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుండాల సీఐ తిరుపతి, ఎస్సై సైదా రాహుఫ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్రెమ్ వంశీయులు, జాతర నిర్వాహకులు, వడ్డెలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి మెమో జారీ

**ఇల్లందు, మార్చి 05, ప్రభాతవార్త:**

మండలంలోని సంజయ్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం దుర్గయ్య పాఠశాల విధులను విస్మరించి, పాఠశాల వదిలి బయట తిరుగుతూ ఉండటంతో గురువారం మండల విద్యాధికారి ఉమా శంకర్ మెమో జారీ చేశారు. ఈ రోజు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులను విచారించిన యంఈఓ పాఠశాల ఉపాధ్యాయుడు దుర్గయ్య పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తరచుగా గైర్హాజరు అవుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈనెల 4న ఉదయం పాఠశాల సమయంలో సంతకం చేసిన దుర్గయ్య తర్వాత మధ్యాహ్నం నుంచి కనపడకుండా పోయారని, ఈనెల



4వ తేది మధ్యాహ్నం సంతకం ఈనెల 5న ఎందుకు చేసారో తెలియజేయాలని మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుని పనితీరుపై సమగ్ర విచారణ చేపడతామని స్పష్టం చేశారు.

# ఈనెల 8న సేవాలాల్ మహారాజ్ అధికారిక జయంతి వేడుకలు...

**- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జయంతి వేడుకల ఏర్పాట్ల సమావేశాలు**

**- సాబీర్ పాషాతో సమావేశమైన బంజారా నాయకులు**

**కొత్తగూడెం టౌన్, మార్చి 5 ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజవర్గ స్థాయిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈనెల 8వ తేదీ ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థల ప్రాంగణంలో సేవా లాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బంజారా సంఘాలు. వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించుకునేందుకు తొమ్మిది కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణకు సంబంధించి కన్వీనర్ గా రమేష్ రాథోడ్. కో కన్వీనర్గా మాజీ కౌన్సిలర్ భూక్య





శ్రీనివాస్ నాయక్ లు వ్యవహరించరున్నారు. ఈమేరకు సందర్భంగా కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్యతో సమావేశం నిర్వహించి అధికారికంగా నిర్వహించనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు సంబంధించి పూర్తి వివరాలను తహసీల్దార్ వివరించడం జరిగింది. ప్రోటోకాల్ ను పాటిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిందిగా తహసీల్దార్ సూచించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించే స్థల పరిశీలనను కమిటీ సభ్యులు పరిశీలించారు. భోగ్ బండారు కార్యక్రమము ప్రాంగణం. అన్న ప్రసాదం నిర్వాణకు సంబంధించిన స్థలము. పార్కింగ్ ఏరియా లను పరిశీలించారు. కొత్తగూడెం నియోజవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో బంజారా సాధులు. పూజార్లు సర్పంచులు కార్పొరేటర్లు వివిధ కుల సంఘాల నాయకులు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు. కార్మికులు. పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఉత్సవ కమిటీ కన్వీనర్ రమేష్ రాథోడ్, కో కన్వీనర్ శ్రీనివాస్ నాయక్ కోరారు. కమిటీ వివరాలు... భోజనకమిటీ: దినేష్, నునావత్ రాజా, నునవత్ మాన్సింగ్, కౌసిక్ భూక్య, యాకేష్ సంఘాదోత్తలపాక ఇంచార్జి :బానోత్ రమేష్ నాయక్ (అడ్వాకేట్ ) ఫొటోగ్రఫి :అనిల్ నాయక్, పూజ నిర్వహణ కమిటీ:గణేష్ మహారాజ్, శంకర్ సాధు, బానోత్ భోజ్యా నాయక్, పూజ ప్రసాదం తయారీఇంచార్జి :కృష్ణ, సురేష్, గురు ప్రసాద్, స్టేజ్ కమిటీ :ఉపేందర్, కాన్షిరాం, సాంస్కృతిక నిర్వహణ కమిటీ: ఇస్లావత్ లాలు, బాలకృష్ణ మీడియా ఇంచార్జి: బానోత్ నాగేశ్వరావు(ఈనాడు ), శంకర్ (వార్త ), రమేష్ (10టీవీ), పూర్ణ (వే టూ )వినోద్, రాందాస్ (మెట్రో ), శివరాం (వార్త ), అంగోత్ నాగేష్ (సూర్య )ఆహ్వాన కమిటీ: బానోత్ రమేష్ నాయక్, భూక్య దశ్రు నాయక్, బానోత్ వీరు నాయక్, భూక్య రాంబాబు (మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ), లాల్సింగ్, దారావత్ కాన్షిరాం, మాలోత్ రామనాధం, కేశులాల్ (కేటీపీస్ ), లావుడియా ప్రసాద్, గుగులోత్ చందర్. జంకిలాల్ నునవత్ గోవింద్, రవి ధర్మశోత్ ఉపేందర్, బానోత్ భరత్, గుగులోత్ భద్రు, గుగులోత్ చందర్, గుగులోత్ కుశ నాయక్, ఫుల్ సింగ్ తదితరులు ఉన్నట్లు కో కన్వీనర్ భూక్య శ్రీనివాస్ నాయక్, కన్వీనర్ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కలిగించాలి

**- సంఘసంస్కర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్**

**ఇల్లందు, మార్చి 05, ప్రభాతవార్త:**



అధికార, అనధికార స్వచ్ఛంద సేవా సంస్థ ప్రముఖులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వ జంతు సంక్షేమ బోర్డు మాజీ సభ్యుడు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిలో సోషల్ వర్కర్ల పాత్ర కీలకమని, సామాజికంగా వారికి దక్కాల్సిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలే కాక గ్రామీణ ప్రాంతాలలో ఏమీ ఆశించకుండా సేవే ధర్మంగా సేవ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, సామాజికవేత్తలు, సంఘసంస్కర్తలు, పర్యావరణ వేత్తలు, విద్యావేత్తలు, పాత్రికేయులు, జర్నలిస్టులు, న్యూస్ రైటర్స్, క్రీడాకారులు, కవులు, రచయితలు, చిత్రకారులు, కళాకారులు, స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్లను అన్ని ప్రభుత్వ రంగాలలో సేవ భావన కలిగిన వారిని నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. వారికి నామినేట్ పదవులు ఇస్తే వారి సేవా కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తుందని, మరింత సేవలు అందిస్తారన్నారు. స్వచ్ఛంద సేవా కార్యకర్తలు 9441023101కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## గద్దెనెక్కిన దూలుగొండ తల్లి

**గుండాల, మార్చి 5 ప్రభాతవార్త :**



ఈసం వంశీయుల ఆరాధ్యదైవమైన దూలుగొండ తల్లి వనం నుండి ఆదివాసీ సాంప్రదాయాలతో డోళీల చప్పుల్ల నడుమ గురువారం గద్దెలపై ప్రతిష్టించారు. ప్రతీ సంవత్సరం హోలీ పున్నమి అనంతరం వచ్చే బుధ, గురు, శుక్రవారాలలో ఈసం వంశీయులు గుండాల మండల పరిధిలోని రోల్లగడ్డ గ్రామంలో దూలుగొండ జాతరను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే గురువారం సమీపం లోనిఊరగుట్ట నుండి దేవతను ఆదివాసీ సాంప్రదాయాలతో గద్దెలపై ప్రతిష్టించారు. శు క్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకున్న అనంతరం సాయంత్రం వన ప్రవేశం ద్వారా జాతర తంతు ముగుస్తుందని నిర్వాహకులు ఈసం పాపారావు, రామ్మూర్తి, వెంకట్రామయ్య, క్రిష్ణ, సమ్మయ్య, పగడయ్య, కన్నయ్య, లక్ష్మయ్య, రామయ్య, బిక్షం తెలిపారు.



## ఉపాధి హామీ కూలీల పొట్టకొట్టిన కేంద్ర ప్రభుత్వం

దమ్మపేట, మార్చి 5 (ప్రభాతవార్త):
గ్రామీణ ఉపాధి చట్టానికి మోదీ ప్రభుత్వం ఊరేస్తున్నది, లక్షలాది మంది కూలీలను తొలగించి వారి పొట్ట కొట్టిందని ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్




అన్నారు. గురువారం దమ్మపేట ఉపాధి హామీ కూలీల వద్ద జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి మౌలిక హామీ చట్టానికి కొర్రీలు పెడుతూ కూలీలకు వందరోజుల పని కల్పించాల్సి న బాధ్యతనుండి తప్పుకు చూస్తున్నది అని అన్నారు. పని స్థలాల్లో రెండుసార్లు ఫోటోలు ఉదయం సాయంత్రం ఆన్లైన్ అప్లోడ్ చేయాలని నిబంధన తెచ్చిందని, చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని చట్టం చెబుతుంటే నెలలు తరబడి వేతనాలు కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెడుతుందని అన్నారు. అనంతరం మండల కన్వీనర్ రఘు మాట్లాడుతూ కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని వీటిని ఎండగడుతూ ఈనెల 24న ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, సీతమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉపాధిని దెబ్బతీసే రామ్ జి పథకాన్ని వ్యతిరేకించండి

!!ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు తోడం దుర్గమ్మ

దమ్మపేట, మార్చి 5 (ప్రభాతవార్త):
మహిళల ఉపాధిని దెబ్బతీసే రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకించాలని ప్రగతిశీల మహిళ సంఘం నాయకురాలు తోడెం దుర్గమ్మ పిలుపునిచ్చారు.



అంతర్జాతీయ మహిళా పోరాటం సందర్భంగా గురువారం దమ్మపేటలో పిఒడబ్ల్యు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సు లో తోడం దుర్గమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 అంటే దీనికి కొంత ప్రాధాన్యత ఉందన్నారు. ఈనాడు ఒక దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా యుగాలు మారినా, తరాలు మారినా మారనిది మహిళల తలరాతలే అన్నారు. వివక్ష పురుషాధిక్యత వంటి సమస్యలు సమసి పోలేదు, మహిళా లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగటమే మార్చి 8 సందర్భంగా మనం కర్తవ్యాన్ని దృఢంగా కొనసాగించటమన్నారు. ఈ కార్యక్రమంలో కోండ్రు లక్ష్మి ృ, తెల్లం బంగారమ్మ, గంగాధర నాగమణి, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి పండూరి వీరబాబు తదితరులు ప్రసంగించారు.

## 99రోజుల ప్రణాళికపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, మార్చి 5 (ప్రభాతవార్త):
99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చైర్ పర్సన్ జూపల్లి శశికళ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ బి. నాగరాజు మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక లో భాగంగా మార్చ్ 6 నుండి ఈ నెల 15 వరకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 రోజుల పాటు నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రధానంగా ఇంటింటికీ వెళ్లి తడి పొడి చెత్త సేకరణ, మురికి కాలువల పూడికతీత తో పాటు, పలు కార్యక్రమములు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు కమీషనర్ తెలిపారు. అందుకు ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేసి చైతన్యం నింపాలని కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబుతో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అధికారుల పరిశీలనఎంపీడీవో ఎంపీ ఓ

కారేపల్లి మార్చి 5 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష ్యంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి మే 31 వరకు ఏ రోజు ఏ పని పూర్తి చేయాలో స్పష్టమైన గడువు విధిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు అన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడం,





ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ లలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్ల భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు ఇందులో ఉన్నాయి.అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష ్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో రోజువారి నిర్వహించే కార్యక్రమాల్లో నిరక్ష ్యం వహించవద్దని జిల్లా అధికారులు పరిశీలనకు వస్తారని సూచించారు. శుక్రవారం సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగేందర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం

### సిపిఐ ఎంఎల్ ( మాస్ లైన్)

ఖమ్మం అర్బన్, మార్చి5(ప్రభాత వార్త )
అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులతో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ఖమ్మం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జి. రామయ్య అన్నారు.గురువారం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం బైపాస్ రోడ్ లో పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి అమెరికా అధ్యక్షులు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జి.రామయ్య మాట్లాడుతూ.. గల్ఫ్ దేశంలో ఆయిల్ పై ఆధిపత్యం కోసం అమెరికా చేస్తున్నా నర మేధాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని యుద్ధం ఇలానే కొనసాగితే భారతదేశంలో చమురు సంక్షోభం కూడా ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచంలో యుద్ధాలు చేసినా ఏ దేశం బాగుపడలేదని యుద్ధం వల్ల విధ్వంసం సృష్టిస్తారు తప్ప మరొకటి మిగలదని ఇప్పటికైనా అమెరికా చేస్తున్నటువంటి యుద్ధాన్ని వెంటనే ఆపాలని ఈ యుద్ధాన్ని భారతదేశం కూడా ఖండించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ పార్టీ నగర కార్యదర్శి శోభ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ శిరోమణి కే శ్రీనివాస్ మరియు నగర నాయకులు జె లెనిన్ చందు బజారు నన్నే శ్రీను తిరపయ్య దాసు సైదులు రామరాజు రవి తదితరులు పాల్గొన్నారు.







## 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం

దమ్మపేట, మార్చి 5 (ప్రభాతవార్త):
మండల కేంద్రం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై గురువారం సమీక్ష సమావేశం జరిగింది. ఎంపిడిఒ రవీంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ



సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామస్థాయిలో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రణాళికలో భాగంగా గ్రామాలలో శానిటేషన్ నిర్వహణ, రోడ్ల ఇరువైపుల చెత్త తొలగింపు, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వాటర్ ట్యాంక్ శుభ్రపరిచే పనులు, పైప్‌లైన్‌లు మరియు మోటార్ల తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాలలో రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, మార్చి 5 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు లయన్ కోటగిరి సీతారామస్వామి సహకారంతో గురువారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని, పరీక్షల్లో అందరూ మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని




కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్ర బాబు, కోటగిరి సీతారాం స్వామి, జల్లిపల్లి కొండ, పెద్దమల్ల పుల్లారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం, మార్చి 5 (ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్‌ను జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు



స్వీకరించినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ కలెక్టర్ అంకిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ దాడులను ఖండించండి

**చమురు, డాలర్ ఆధిపత్యం కోసమే అగ్రరాజ్యాల అరాచకం**

**ఎన్.వి.రాకేష్ మండిపాటు**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నిరసన**

*కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త :*

ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు సాగిస్తున్న అమానుష దాడు లను నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కామే పల్లి మండల కమిటీ ఆధ్వ ర్యంలో గురువారం పండితా పురం గ్రామంలో అమెరికా




సామ్రాజ్యవాదానికి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ నిరస న తెలిపారు.ఈ నిరసనను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యద ర్శి వర్గ సభ్యులు ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లోని చమురు సంపదపై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ యుద్ధోన్మాదాన్ని ప్రదర్శి స్తోందని విమర్శించారు.ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే భారతదేశం తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే దాడులను నిలిపివే యాలని, భారత ప్రభుత్వం కూడా ఈ నరమేధాన్ని ఖండిం చాలని వారు డిమాండ్ చేశా రు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు చల్ల రాజు, రాయ ల నాగేశ్వరరావు, బత్తుల బిక్షం, బత్తుల వెంకన్న, చల్లా చిన్నమ్మాయి, చల్ల సీతమ్మ, నాగేశ్వరరావు, నాగులు తది తరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి**

**విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే**

**తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి**

**వీడ్కోలు సమావేశంలో కామేపల్లి హై స్కూల్ హెచ్ఎం ఏ.శైలజ**

*కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త: ;;*

పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల పిలుపునిచ్చారు.గురువారం పదో తరగతి విద్యార్థులకు 9వ,తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.సమావేశం లో హెచ్ఎం శైల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలని కోరారు. విద్యార్థులు భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని కోరారు.వార్షిక పరీక్షల్లో 100 శాతం ఫలితాలను సాధించడమే లక్ష ్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అన్నారు. ప్రతి విద్యార్థి భయం వీడి నిర్భయంగా పరీక్షలు రాయాలని కోరారు.అనంతరం విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చారు.ఆయా కార్యక్రమాల అందరిని



ఎంతగానో అలరించాయి.పండుగ వాతావరణం లో నిర్వహించిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఉపాధ్యాయులుబి.బాలాజీ, శేషయ్య,సీతారాం రెడ్డి, శ్రీకాంత్,శారద, మనీ బెన్, శోభారాణి, విజయశ్రీ, లకావత్ బాలాజీ, రమేష్, కొండల్, కళాధర్, పాఠశాల సిబ్బంది, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఎం.రమణ, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు యశోద, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఇరాన్‌పై దాడిని ఖండించండి

*తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త*

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కలిసి దాడి చేయటాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది. మండల కేంద్రమైన




తల్లాడలో గురువారం కమిటి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్‌కె లాల్‌మియా మాట్లాడుతూ ఆయిల్ సంపద ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశాలు ఇరాన్ దేశ సార్వభౌమాధికారంపై, ప్రజల నివాస స్థలాలపై, చిన్న పిల్లలపై బాంబుల వర్షం కురిపించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా యుద్ధ దాడుల నుండి వెనక్కి తగ్గాలని, శాంతి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఈ దాడులను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు నారాయణ, భిక్షం, రామకృష్ణ, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి

**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**భాగ్య నగర్ తండా సర్పంచ్ హీరాలాల్**

*కారేపల్లి మార్చి 5 ప్రభాతవార్త*

చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని వారికి పౌష్టికాహారం ఇస్తేనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరాలాల్ అన్నారు.సింగరేణి మండలం లోని భాగ్యనగర్ తండా సెక్టార్ లావుడ్యాతండా అంగన్వాడీ కేంద్రం లో ఏ ఎల్ ఎం సి సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్ర పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గర్భిణీ బాలింత అంగన్వాడి



కేంద్రం కు వచ్చి భోజనం చేయాలని ప్రతి పిల్లవాడు ప్రీస్కూల్ కు హాజరు కావాలని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క తల్లి కూడా ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని ప్రతి ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కు లాల్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ మాలతి కుమారి ,అంగన్వాడి టీచర్ సుజాత,ఆయ ,ఆశ కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు ఇతర సభ్యులు గ్రామస్తులు హాజరయ్యారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గర్భిణీ క్లిష్టమైన శాస్త్ర చికిత్స విజవంతం

*ఖమ్మం వైద్య విభాగం,మార్చి5(ప్రభాత వార్త)*

ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశువు కేంద్రంలో గుండె సమస్యతో ఉన్న గర్భిణీ కి గైనకాలగిస్ట్ లు విజవంతం గా శాస్త్ర చికిత్స నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చెందిన శిరీష నిండు గర్భిణి కి గుండె సమస్య రావడంతో కోదాడ ప్రవేట్ ఆసుపత్రి వైద్యలు ఖమ్మం లోని ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అత్యంత క్లిష్టమైన కేసును గుండె వైద్య నిపుణులు,ఆనస్థయ వైద్యులు, జనరల్ మెడిసిన్ డాక్టర్లు సమన్వయ సహకారంతో గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ యామిని ఆధ్వర్యంలో గైనకాలజిస్టులు శాస్త్ర చికిత్స చేయగా ఆ గర్భిణీ ఒక ఆడ శిశువు కు జన్మనిచ్చింది. ఇంతటిష్టమైన ఆపరేషన్ విజయంతం చేయడంలో సహాయ సహకారాలు అందించిన గుండె వైద్యం ఎప్పుడూ డాక్టర్. సీతారాం నాయక్, జనరల్ మెడిసిన్ డాక్టర్ రాంప్రసాద్,ఆనస్తియా డాక్టర్ మరియు ఇతర సిబ్బందికి ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్. నరేందర్ అభినందించారు. ఈ ఆపరేషన్ విజయంతో ప్రజలకు ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిపై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు.






# మాకు న్యాయం చేయండి!

**నష్టపరిహారం చెల్లింపులో తీవ్ర అన్యాయం బాధిత రైతుల ఆవేదన**

*కారేపల్లి మార్చి 5 ప్రభాతవార్త*

సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం మాకు చెల్లించిన నష్టపరిహారంలో తీవ్ర అన్యాయం జరిగిందని మా భూముల్లో సాగుచేసిన సుబాబుల్ విక్రయించుకునేందుకు మాకు హక్కులు కల్పించేలా చూడాలని బాధిత రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్ రహదారిపై బాధిత రైతులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలవ త్రవ్వకాల్లో భాగంగా మేము కోల్పోయిన భూములకు సంబంధించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి స్వాధీనం చేసుకుందన్నారు.ఆ భూముల్లో



60 మంది రైతులు సుబాబుల్ తోట సాగు చేశారన్నారు. వాస్తవానికి మాకు ఎకరాకు మూడు లక్షల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. అయితే ప్రభుత్వం పట్టాదారు భూములకు ఒక ధర మిగతా వాటికి 1,38,000 చెల్లించారన్నారు. దీంతో మాకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. మేము వాటి సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామన్నారు. అక్రమమార్గం లో తరలించిన సుబాబుల పంట కు సంబంధించిన డబ్బును రైతులకు చెల్లించాలని భూములు కోల్పోయిన రైతులు డిమాండ్ చేస్తున్నారు.మాకు జరిగిన అన్యాయం ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరావు వైరా శాసనసభ్యులు మాలోత్ మాలోత్ రాందాస్ నాయకులకు విజ్ఞప్తి చేయగా రైతుల పంట తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే గత నెల 28వ తేదీన నలుగురు రైతులతో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మా భూముల్లో సాగుచేసిన సుబాబుల్ చెట్లు నరికి వేసేందుకు మాకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయమై కారేపల్లి ఎస్సై బైరు గోపీని వివరణ కోరగా ఇరిగేషన్ ఏ ఈ రంజిత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు కు సంబంధించి నలుగురుతోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటి వెంకటేశ్వర్లు పా టి రాంబాబు వీరేందర్ మాలోత్ బావ సింగ్ చిర్రా భద్రయ్య కర్రి రమణయ్య స్వామి వెంకటేశ్వర్లు సైదులు రాంబాబు చాగంటి మధు తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించండి..

**15 వార్డు సభ్యురాలు నల్లమోతు శైలజ**

*వైరా టౌన్ మార్చి 5 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ 15 వార్డు లో గురువారం అవార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి దోమల నివారణ కోసం మందు స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మాట్లాడుతూ వార్డులోని రోడ్లను డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవ లేకుండా చూడాలని ఆ ప్రజలను కోరారు, ఇలా చేయటం వల్ల దోమలు వృద్ధి చెందవు ,సీజనల్ వ్యాధులు కూడా రావు అని శైలజ సురేష్ తెలిపారు.



# ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు

**సత్తుపల్లి మార్చి 5 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సత్తుపల్లి లయన్స్ క్లబ్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ మేధ సహకారం తో జరిగిన వైద్య శిబిరంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు, షుగరు, బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి సీ ఐ తుమ్మలపల్లిశ్రీహరి అద్వర్యం లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్ లయన్స్ క్లబ్, ప్రైవేట్ విద్యాసంస్థల నివాహకులు నాయుడు వెంకటేశ్వర రావు, ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, గోగడ రవి కుమార్,మురళి, శ్రీనివాసరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.






# టిడిపి నేతకు ఆర్థిక సహాయం...

**సత్తుపల్లి మార్చ్ 5 ప్రభాతవార్త :**

వేంసూరు గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ బోలా ప్రమాదవశాత్తు జరిగిన ఒక సంఘటనలో కాలు ఫ్యాక్చర్ అవగా ఈ విషయం తెలుసుకున్న వనమా వాసు గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆయనకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి ్మ లు ఉన్నారు. త్వరగా బోలా ఆరోగ్యం వంతంగా కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు.



# ముస్సిపాలిటీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక...

**సత్తుపల్లి మార్చి 5 ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజులు పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ముస్సిపాలిటీల్లో ఆరో తేదీ నుంచి ఈనెల 15వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినట్లు మున్సిపల్ శాఖ కమిషనర్ కే నరసింహం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి ముస్సిపాలిటీ పరిధిలోని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టినట్లు కమిషనర్ కె నరసింహ ప్రణాళికసిద్ధం చేశారు. ఇందులో భాగంగా గురువారం ముస్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహనా కమలభాష, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు,ల ఆధ్వర్యంలో 8, 9, 12, 13 ,3, 16, వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, వార్డ్ కౌన్సిలర్లు బండారుశరత్ చంద్ర, జగన్నాథం శ్రీను జొన్నలగడ్డ లత, ఉప్పు నాగమణి , జొన్నలగడ్డ శ్రీనివాసరావు,తదితరులు హాజరయ్యారు.

# ఇమ్మినేని వారి నిశ్చితార్థ వేడుకల్లో డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి మార్చి5 ప్రభాతవార్త :**


సత్తుపల్లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మినేని ప్రసాదరావు కుమారుని నిశ్చితార్థ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. దమ్మపేట మండలంతాటి సుబ్బన్నగూడెం గ్రామంలో ఇమ్మనేని ప్రసాదరావు కుమారుదుని నిశ్చితార్థ వేడుక కార్యక్రమంలో కాబోయే నూతన వధూవరులు ఇమ్మనేని సిద్ధార్థ్ హరిణి లను రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,హాజరైఆశీర్వదించారు. డాక్టర్ మట్టతోపాటుమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, మలిరెడ్డి మురళి రెడ్డిలుహాజరై నూతన వాదులను ఆశీర్వదించారు.



# భట్టి కుమారుడిని, కోడలిని ఆశీర్వదించిన పసుమర్తి

**కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త:**

హైదరాబాద్ జిఎంఆర్ ఎరీనా కన్వెన్షన్ లో గురువారం అంగరంగ వైభవంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య సాక్షి ల వివాహ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి భట్టికి శుభాకాంక్షలు తెలిపారు.



# పెండింగ్ వేతన బకాయిలు వెంటనే చెల్లించండి

**కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త:**



ముస్సిపాలిటీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు,మెప్మా రిసోర్స్ పర్సన్ లకు 9 నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ గురువారం కల్లూరు లోని ముస్సిపాలిటీ కార్యాలయంలో ముస్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. గత తొమ్మిది నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని, అధికారులకు మొరపెట్టుకుంటూ వినతి పత్రం అందజేశారు. 9 నెలల నుంచి వేతనాలు అందక, కుటుంబ భారం మోయలేక అప్పులు పాలు అవుతున్నామని, రోజువారి జీవనం గడవక అష్ట కష్టాలు పడుతున్నామని, కమిషనర్రా మదుర్గారెడ్డి, చైర్మన్ మోహన్ నాయక్ లకు మొరపెట్టుకుంటూ ముస్సిపాలిటీ కార్మికులు, రిసోర్స్ పర్సన్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడివిడిగా వినతి పత్రాలు అందజేశారు. ఈనెల 19వ తేదీ కల్లా వేతనాలు అందించనిచో నిరవధిక సమ్మెకు వెళతామని అధికారులకు తెలియపరిచారు .ఈ విషయమై చైర్ పర్సన్ మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, దామాల దయాకర్ రావు, ముస్సిపాలిటీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా, లక్కినేని ప్రవీణ్ , మెప్మా రిసోర్స్ పర్సన్ లు కుమారి, పద్మ, శివ నాగలక్ష్మి ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాల పనితీరు భేష్

**- అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్**

**- పౌష్టికాహారం అందించడంలో నిరక్ష్యం వద్దు**

**కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త:**



ముస్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ శ్రీకారం చుట్టారు. గురువారం ముస్సిపాలిటీ పరిధి. 3వ, 4వ వార్డులలో కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి తో కలిసి పర్యటించారు. హౌసింగ్ కార్పొరేషన్ రిటైర్డ్ ఏ ఈ ప్రేమేశ్వరరావు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. పర్యటనలో భాగంగా నూతన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు, నాలుగు వార్డులలో సమస్యలను ప్రజల వద్ద నుండి నేరుగా తెలుసుకున్నారు. వార్డు పర్యటనలో భాగంగా సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్లను ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు విద్యాబోధన ఎలా జరుగుతుందని అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారము మెనూ ప్రకారం సక్రమంగా అందుతుందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కేంద్ర పనితీరు బాగుందని అన్నారు. పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం బాలింతలకు, చిన్నారులకు ఇచ్చే కోడిగుడ్లను పరిశీలించి గుడ్ల పరిమాణం తక్కువగా ఉండటంతో సిడిపిఓ నిర్మలా జ్యోతి తో చరవాణిలో మాట్లాడి గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల పరిమాణం పెద్దగా ఉండే గుడ్లను ఆయా కేంద్రాలకు సరఫరా చేయించాలని అన్నారు. చిన్నారులకు ఇచ్చే గుడ్ల పరిమాణం చిన్నగా ఉండటం వల్ల సరైన పోషకాహారం అందదని అన్నారు. పౌష్టిక ఆహారం అందించే విషయంలో నిరక్ష ్యం చెయ్యొద్దని, నిరక్ష ్యం చేస్తే ఎవరిని ఉపేక్షి ంచేది లేదని ఆయన అన్నారు. తిరువూరు క్రాస్ రోడ్ అంగన్వాడి కేంద్రం ఆహ్లాదకరంగా ఉందని, పిల్లల హాజరు శాతం కూడా ఎక్కువగా ఉందని వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ భుక్య రాంబాయి అంగన్వాడి టీచర్ ను అభినందించారు. అనంతరం ఎంపీపీ ఎస్ స్కూల్ ను సందర్శించి విద్యార్థుల కు అందించే మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి టీచర్ల పనితీరును తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముస్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు ఉస్మాన్, నాయకులు నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, రాజబోయిన శ్రీనివాసరావు, ఇబ్రహీం, ముస్సిపాలిటీ సిబ్బంది మూడ్ రాము, పాగా శ్రీనివాసరావు, బాబు గౌడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పది రోజులే..

### ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య
### ఉదయం సాయంకాలం తరగతులు
### టెన్త్ విద్యార్థులకు స్నాక్స్
### విద్యార్థులకు వేకప్ కాల్ చేస్తున్న ఉపాధ్యాయులు
### వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

*నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:*

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నారు. పబ్లిక్ పరీక్షల కొరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఆయా సబ్జెక్టు టీచర్లు నిర్వహిస్తున్నారు. సిలబస్ పూర్తి 2025 డిసెంబర్లోనే పదవ తరగతి సిలబస్ ఉపాధ్యాయులు కంప్లీట్ చేశారు. జనవరి మాసం నుండి పాఠ్యాంశాలను రివిజన్ చేశారు. ప్రీ ఫైనల్ పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఫిబ్రవరి మాసంలో మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించి ఆయా జవాబు పత్రాలను సంబంధిత ఉపాధ్యాయులు చేసి విద్యార్థులకు తాము చేసిన తప్పులను వివరించారు. ఆన్ విల్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యా బోధనతో పాటు పరీక్ష పత్రాలను దిద్దుతూ చేసిన తప్పిదాలను పునరావృతం చేయకుండా విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. రెండు ప్రీ ఫర్ పరీక్షల ప్రస్తుతం జరుగుతున్నాయి. కరీంనగర్ డిసిఇబి నుండి వచ్చిన స్పెషల్ టెస్టులను నిర్వహించారు. స్నాక్స్ టెన్త్ విద్యార్థులకు సాయంకాల తరగతులు ముందు ప్రతిరోజు వివిధ రకాలైనటువంటి రాష్ట్ర ప్రభుత్వం స్నాక్స్ ఇస్తుంది. విద్యార్థులకు కొంత శక్తి రావడానికి స్నాక్స్ ఇవ్వడం జరుగుతుంది. ఉదయం సాయంకాల తరగతులు అన్ని ప్రభుత్వ పాఠశాలల చదివేటటువంటి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం ఎన్ని గంటల నుండి తొమ్మిది గంటల 15 నిమిషాల వరకు నుండి ఐదు గంటల 15 నిమిషాల వరకు ఆయా సబ్జెక్టు టీచర్ల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల డౌట్స్ నివృత్తి పదవ తరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో వచ్చేటటువంటి డౌట్స్ సంబంధిత సబ్జెక్టు టీచర్లు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారి అనుమానాలను వివరిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రతి తరగతిలో ఆవరేజ్ బీలో ఆవరేజ్ ఇంటలిజెన్స్ విద్యార్థులు ఉంటారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల కోసం సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక తరగతులను నిర్వహించడమే కాకుండా వారి కోసం ప్రత్యేక సెలెక్టెడ్ ప్రశ్నపత్రాన్ని తయారుచేసి పరీక్షలు నిర్వహిస్తూ అట్టి విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. వేకప్ కాల్స్ ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకి విద్యార్థుల తల్లిదండ్రులకు వేకప్ కాల్ చేసి విద్యార్థులను లేపి చదివేటట్లు చేస్తున్నారు. విద్యార్థులు లేపి చదివించే తట్టు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుంటున్నారు. మల్లాపూర్ మండలంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలు 12 12 పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, ఒకటి కస్తూర్బా పాఠశాల మొత్తం 14 పాఠశాలలు ఉన్నాయి. ఈరోజు నుండి పదవ తరగతి హాల్ టికెట్లు నెట్లో అందుబాటులో ఉన్నాయి.మారిన పది పరీక్షల విధానంఈసారి ఒక్కోపరీక్షకు మూడు నుంచి ఐదు రోజుల సమయంగ్యాప్ రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులుపదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో ప్రభుత్వం ఈసారి మార్పులు తీసుకువచ్చింది. మారిన విధానం ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది వరకు వార్షిక పరీక్షలు ఆదివారాలు మినహాయించి వరుసగా నిర్వహించేవారు. ఒక్కో పరీక్షకు మధ్యలో గడువు ఉండేది కాదు. ప్రస్తుతం మారిన విధానం ప్రకారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు కొనసాగుతాయి. పరీక్షకు మధ్య గ్యాప్తో విద్యార్థులు బాగా చదివి పరీక్షలకు సిద్ధమై మంచిమార్కులు సాధించాలన్న లక్ష్యంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య వసతులు కేత్రి దామోదర్ రెడ్డి మండల విద్యాధిమండల విద్యాధికారి పదో తరగతిలో మెరుగైన ఫలితాల కోసం ఉదయం సాయంకాల తరగతులు నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ఉదయము వేకప్ కాల్ చేసి విద్యార్థులను చదివే విధంగా చూస్తున్నాము. అభ్యాస దీపికలు ద్వారా ప్రిపేర్ చేయించుతున్నాము. గత సంవత్సరం 96!! ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పాస్ కావడం జరిగింది. ఈ సంవత్సరం 100!! రిజల్ట్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా టాపర్గా నిలుస్తాం మంచి కట్ల భూమేశ్వర్ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్2025 26వ సంవత్సరం విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10వ తరగతిలో జిల్లా టాపర్గా నిలవాలని లక్ష్యంతో టెన్త్ విద్యార్థులను ప్రిపేర్ చేస్తున్నాము. గత సంవత్సరం మా పాఠశాల నుండి మండలంలో అత్యధిక 557 మార్కులు సాధించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో ఇంకా అత్యధిక మార్కులు సాధించడం కోసం నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నాం. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య గుగ్లవత్ రాజేందర్ సర్పంచ్ వివిరావుపేట్ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యను సూచిస్తులైన అనుభవం గల ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుంది. కార్పొరేట్ కు దీటుగా పాఠశాల భవనాలతో పాటు విద్యార్థులపై వ్యక్తిగత సిద్ధ తీసుకుంటున్నాం. ఈసారి పదవ తరగతిలో 100!! పాస్తోపాటు మండల టాపర్గా నిలుస్తాం. అర్థమయ్యే రీతిలో విద్యాబోధన రిశ్వంత్విద్యార్థిపాఠశాలలో ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తున్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేస్తున్నారు. ఉదయం సాయంకాలం తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.






## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

### ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు!!

*నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:*

ఈనెల 8వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 39వ నెల నెలా ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు స్థానిక



విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి, (ఈఎన్టి) చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్, గ్యాస్ట్రిక్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

నగరంలోని ప్రజా రహదారుల ఆక్రమణలపై,కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ కార్పొరేటర్, న్యాయవాది ఎ.వి.రమణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. నగర అభివృద్ధికి బాధ్యత వహించాల్సిన ప్రజాప్రతినిధులపై ఆరోపణలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు.నగరంలోని ఓ డివిజన్ కుటుంబ సభ్యులు రాంచంద్రాపూర్ కాలనీలో 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించారనే ఆరోపణలపై గతంలో మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. భగత్ నగర్‌లోనీ ఓ కార్పొరేటర్ పూర్వ కార్యాలయం 30 ఫీట్ల రోడ్డుపై నిర్మించబడిందని,ఆ రోడ్డు ఆక్రమణపై విచారణ జరపాలని పిర్యాదులో కోరారు.ప్రజా రహదారులు అందరికీ సాధారణ హక్కు అని, ఆక్రమణలు ఉన్నట్లయితే చట్టపరంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్,మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు ఆ ప్రకటనలో తెలిపారు

## సీతమ్మ సేవాభావంను ఆదర్శంగా తీసుకోండి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు వెల్లడి


*నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు కనకబండి సీతమ్మ సహనం, సేవాభావంను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వెల్లడించారు. ఇటీవల మృతి చెందిన భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు కనకబండి సీతమ్మ సంస్మరణ సభ గురువారం నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సంస్మరణ సభలో భాగం హేమంతరావు, దండి సురేష్ మాట్లాడుతూ రామాయణంలో సీతమ్మకు ఎంతో ఓపిక మనం చదువుకున్నాం, కానీ ఈ కనకబండి సీతమ్మను 35 సంవత్సరాలగా మేము చూసామని చెప్పారు. కనకమండి సితయ్య జిల్లా నాయకుడు గా సర్పంచ్ గా ప్రజలలో నిలవడానికి కారణం సీతమ్మ అని అన్నారు. గ్రామంలో సిపిఐ పార్టీని మేజర్ పార్టీ గా నిలబెట్టడంలో సీతమ్మ సలహా, సూచనలు ప్రాముఖ్యమైనవన్నీ అన్నారు. సీతమ్మ సేవలను వారు గుర్తు చేసుకున్నారు. సీత ఆశయాలను నెరవేర్చాలని పిలుపు నిచ్చారు. సీతమ్మ కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ తరుపున సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిద్ధినేని కర్ణ కుమార్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు పొలంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పాల్తియ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమా మహేష్ , వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదివాసీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు





చర్ల, మార్చి5, (ప్రభాతవార్త)

బ్రాహ్మణీయ ఫాసిస్టు బిజెపి ప్రభుత్వాలకు అడవుల్లో ఖనిజ సంపదలు దోచుకోవడం తప్ప ఆదివాసీలకు జరిగే అన్యాయాలు కనిపించడం లేదా అని మావోయిస్టు పార్టీ సెంట్రల్ ఏరియా కమిటీ కార్యదర్శి దినేశ్ అన్నారు. ఆదివాసీ హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం, మావోయిస్టు పార్టీ పేరిట గురువారం ఒ లేఖ విడుదలైంది. ఛత్తీస్ గఢ్ నుంచి అనారోగ్యంతో భద్రాచలం ఆసుపత్రికి వస్తే ఓ మీడియా ప్రతినిధి పేరిట అంబులెన్స్ నడిపే వ్యక్తి మరొకరు పేద ఆదివాసీలకు పీడించుకుని తింటున్నారని ఆరోపించారు. భద్రాచలంఏరియా ఆసుపత్రికి వచ్చిన ఆదివాసీలను ఇక్కడ వైద్యం సరిగా అందదని మాయ మాటలు చెప్పి సొంత అంబులెన్స్ తీసుకెళ్లి మంచి ఆసుపత్రిలో వైద్యం అందిస్తామని నమ్మబలికి వారి వద్ద నుంచి రూ.80 వేల నుంచి రూ.90వేల వరకు దోచుకొన్నారని ఆరోపించారు. ఆసుపత్రిలో రోగం నయం కాకపోవడంతో తిరిగి ఇంటికి చేరుకున్న ఆదివాసీ తమ గ్రామానికి వచ్చి అక్కడే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. పార్టీ లేదనే భ్రమలో ఉన్న వారికి పార్టీ గట్టి సమా ధానం ఇస్తుందని పేర్కొన్నారు. తమ నాయకుడి మరణానికి కారకుడైన కాంగ్రెస్ నాయకుడిని ఏమీ చేయలేదు. మమ్మల్ని ఏమి చేస్తారులే అనుకునే వారికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఏ మీడియా వాళ్లను నమ్మాలో అర్థంకాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికైన తమ వైఖరి మార్చుకోవాలని కోరారు. కాగా మావోయిస్టు ఉద్యమ చివరి అంకానికి చేరుకున్న సమయంలో మావోయిస్టు పార్టీ పేరిట లేఖ విడుదల కావడం అందులోనూ గతంలో విడు దలైన లేఖ చర్లకు చెందిన కాంగ్రెస్ నాయకుడిని హెచ్చ రించడం వెనుక ఎవరి హస్తం ఉంది. అసలు గతంలో విడు దలైనా లేఖ అసలా? నకిలీనా ? అన్నదానిపై పోలీసులు స్పష్టత ఇవ్వలేదు ప్రస్తుత లేఖ అసలా నకిలీనా అనేది తేలాల్సి ఉంది. లేఖపై అనేక అనుమానాలు కలుగు తున్నాయి. లేఖపై పోలీసులు తమదైన శైలిలో విచారణ జరిపితే విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.




## రాములోరికి గోటి తలంబ్రాలు

సారపాక, ప్రభాతవార్త

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సారపాక గాంధీనగర్ లోని శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి ఆలయ భక్త బృందం గూటితో వలచిన తలంబ్రాలను గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం లో అందజేశారు. సారపాక గాంధీనగర్ శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి ఆలయంలో భక్తబృందం నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో తోటి తో తలంబ్రాలు వలచి వాటిని రాములోడికి రామ కీర్తనలతో పాదయాత్రగా వెళ్లి అందజేశారు. ప్రతి సంవత్సరం సేవా సమితి ఆధ్వర్యంలో రాములోరికి గోటితో వలచిన తలంబ్రాలు అందిస్తూ వస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు నాగభూషయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, గల్లా రామకృష్ణ,మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష

**6 నుంచి 15 వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, కౌన్సిలర్ లకు వర్క్ షాప్**

**ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు**

ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు గ్రామ, పట్టణంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై గురువారం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. మార్చి 6న ఉదయం 10 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ అంశాలపై ప్రాధాన్యత తో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ఉదయం డిఎల్ పిఒ, ఎంపిఒ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డుపై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుద్ధ్య పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, పట్టణాలలోని కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నా మని, దీనికి ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్లు పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆధ్వర్యంలో జరిగే సన్నాహక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీసీ ఎం. రాజేశ్వరి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి**

**భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాలి**

**విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి**

**సాంఘిక సంక్షేమ గురుకుల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

ఖమ్మం విద్యా విభాగం మార్చి 5, ప్రభాతవార్త :



విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్డులు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని హితబోధ చేస్తూ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధిగమించేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆరోగ్యంగా ఉం టే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూ చించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లీశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.